జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 216 విశాఖపట్నం గురువారం 06 ఏప్రిల్ 2023 8 పేజీలు వెల : 5.00

# ఘనంగా పద్మ పురస్కారాల ప్రదానోత్సవం




ఢిల్లీ:రాష్ట్రపతి భవన్ లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి చేతుల మీదుగా తెలుగు రాష్ట్రాల నుంచి చినజీయర్ స్వామి పద్మభూషణ్, ఎంఎం కీరవాణి పద్మశ్రీ అవార్డులను అందుకున్నారు. అలాగే యూపీ నుంచి దివంగత నేత ఎస్పీ అధినేత ములాయంసింగ్ యాదవ్ కు ప్రకటించిన పద్మవిభూషణ్ ను ఆయన కొడుకు అఖిలేష్ యాదవ్ తీసుకున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి, సుధా మూర్తి పద్మ భూషణ్ అందుకున్నారు. నటి రవీనా టాండన్ పద్మశ్రీ అందుకున్నారు. ఈ అవార్డుల కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఉపరాష్ట్రపతి,జగదీప్ ధన్కడ్, కేంద్ర హొంమంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఈ ఏడాది 106 మందికి పద్మ అవార్డులు ప్రకటించగా ఆరుగురికి పద్మ విభూషణ్, 9 మందికి పద్మభూషణ్, 91 మందికి పద్మశ్రీలు దక్కాయి. మార్చి 22న 50 మందికి అవార్డులు ఇచ్చారు. మిగిలిన వారికి ఏప్రిల్ 5న అందజేశారు.

# పార్స్ ఆధ్వర్యంలో..
# వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం విజయవంతం



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) : బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పాటైన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ లో భాగంగా వాలంటీర్లను నియమించాలి అని కొంతకాలం క్రితం నిర్ణయించగా



రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బుధవారం విజయవాడ స్థానిక మాస్టర్ కి టీవీ ఆఫీసు లో ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయగా,ఈ కార్యక్రమానికి సెంట్రల్ కమిటీ సభ్యులు కందుల చందు అధ్యక్షత వహించారు. అనంతరం వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన విధివిధానాల బ్రోచర్ ను పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డా. కటికల శివ భాగ్య రావు, పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జునరావు ల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ సంతకాల సేకరణ , మెంబర్షిప్ చేయించడంలో వాలంటీర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. అంతేకాక ఏ రాజకీయ పార్టీ అయినా ఏ కుల సంఘం మీటింగ్ లో అయినా ఏ విధమైన కుటుంబ కార్యక్రమాలలో అయినా వాలంటీర్లు మనస్ఫూర్తిగా

(మిగతా 2లో..)

# సుప్రీంకోర్టులో విపక్షాలకు చుక్కెదురు..
## సీబీఐ, ఈడీ దుర్వినియోగంపై పిటిషన్ తిరస్కరణ..!




ఢిల్లీ: దర్యాప్తు సంస్థలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దుర్వినియోగంపై కాంగ్రెస్ నేతృత్వంలో 14 ప్రతిపక్ష పార్టీలు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో ప్రతిపక్షాలు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నాయి. సీబీఐ, ఈడీ తదితర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ప్రతిపక్షాలు పిటిషన్‌లో ఆరోపించాయి. నాయకుల అరెస్ట్, రిమాండ్, బెయిల్‌పై నిర్దిష్ట మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతూ ప్రతిపక్షాలు ప్రతిపక్షాలు కోరాయి. 2013-14 నుంచి 2021-22 వరకు సీబీఐ, ఈడీ కేసులు 600శాతం పెరిగాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. 121 మంది రాజకీయ నేతలను ఈడీ విచారించగా, వారిలో 95 శాతం మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారేనని, అదే సమయంలో 124 సీబీఐ విచారణల్లో 95శాతానికిపైగా ప్రతిపక్ష పార్టీలకు చెందినవారేనంటూ ప్రతిపక్షాల తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోర్టుకు తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు స్పందిస్తూ విచారణ ఉండకూడదని చెప్పగలమా..? నాయకులను దూరంగా ఉంచగలరా? రాజకీయ నాయకుడు ప్రాథమికంగా పౌరుడని, పౌరులుగా మనమంతా ఒకే చట్టానికి లోబడి ఉంటామని కోర్టు పేర్కొంది. దీనికి సింఘ్వీ స్పందిస్తూ భారతదేశంలో పెండింగ్‌లో ఉన్న ఏ కేసును సైతం ఈ పిటిషన్ ప్రభావితం చేయకూడదని, ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తులో జోక్యం చేసుకోమని కూడా కోరడం లేదన్నారు. ఈ మేరకు కోర్టు సామాన్యులకు, రాజకీయ నాయకులకు ప్రత్యేకంగా ప్రత్యేకంగా మార్గదర్శకాలు రూపొందించలేమని సీజేఐ జస్టిస్ డీవై చంద్రదూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. అయితే, పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు సింఘ్వీ కోర్టును కోరగా.. అనుమతి ఇచ్చింది.

# కోవిడ్ కేసులు పెరుగుతున్నాయ్..
# వర్చువల్ విచారణ చేపట్టండి: సీజేఐ డీవై చంద్రచూడ్



న్యూఢిల్లీ: దేశంలో మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఇవాళ కీలక ప్రకటన చేశారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో లాయర్లు స్వేచ్ఛగా వర్చువల్ రీతిలో కోర్టుకు హాజరుకావచ్చు అని వెల్లడించారు. కోవిడ్ పాజిటివ్ కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతున్నట్లు వార్తపత్రికల్లో వస్తున్న కథనాలు స్పష్టం చేస్తున్నాయమని, ఒకవేళ లాయర్లు వర్చువల్ పద్ధతిలో కోర్టుకు హాజరుకావాలనుకుంటే, అప్పుడు వాళ్లు ఆన్‌లైన్ విచారణ చేపట్టవచ్చు అన్నారు. హైబ్రిడ్ పద్ధతిలో అంటే వీలైతే కోర్టు లేదంటే వర్చువల్‌గా కూడా విచారణలో పాల్గొనవచ్చు అని సీజేఐ చంద్రచూడ్ తెలిపారు. దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. రోజు రోజుకూ కొత్త కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. గత నాలుగు రోజులుగా మూడు వేల కేసులు నమోదవ్వగా.. తాజాగా 24 గంటల వ్యవధిలో ఏకంగా నాలుగు వేలకు పైనే కొత్త కేసులు వెలుగు చూశాయి.

# ఏపీలో శాంతి భద్రతలు క్షీణించుకుపోతున్నాయి: మోదీ



ఢిల్లీ: ఏపీపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్ మాదిరిగా ఏపీ మారిందని ప్రధాని అన్నారు. శాంతి భద్రతలు రోజు రోజుకి క్షీణించిపోతున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ తో తన అభిప్రాయాలను ప్రధాని పంచుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు ఎంపీ కనకమేడల ప్రధాని మోదీని కలిశారు. ఏపీలో పరిస్థితులు ఎలా ఉన్నాయని మోదీ ఆరా తీశారు. ఏపీలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను కనకమేడల ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఏపీ గురించి అన్ని విషయాలు తనకు తెలుసని మోదీ అన్నారు. అన్ని విషయాల్లో ఏపీ పంజాబ్‌లా తయారైందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ ఆర్థిక, శాంతి భద్రతల పరిస్థితులు తన దృష్టిలో ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజలను మీరే కాపాడాలని ప్రధాని మోదీని ఎంపీ కనకమేడల కోరారు. కనకమేడల విజ్ఞప్తికి సానుకూలంగా ప్రధాని మోదీ స్పందించారు. గతంలో చంద్రబాబు కూడా ఈ విషయం తన దృష్టికి తీసుకువచ్చినట్టుగా మోదీ గుర్తుచేశారు. ఏపీలో నెలకొన్న పరిస్థితులు పట్ల విచారం వ్యక్తం చేసినట్లు టీడీపీ ఎంపీ కనకమేడల వెల్లడించారు.



# జగ్జీవన్‌రామ్ కు మంగళగిరి నేతల ఘననివాళులు



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి, ఏప్రిల్ 5: మంగళగిరి నియోజకవర్గంలో ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధుడు, సమతావాది, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. రాజకీయపార్టీలు, సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. జగ్జీవన రామ్ జయంతి సందర్భంగా మంగళగిరి తాడేపల్లి – నగరపాలక సంస్థ పరిధి నవులూరు గోలివారితోట మహాత్మాగాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం, మహాత్మా గాంధీ, మదర్ థెరిసా విగ్రహాలను బుధవారం వారు ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తొలుత నగరంలోని ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి, బస్టాండ్ సెంటర్లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నగరపాలకసంస్థ కమిషనర్ శారదాదేవి, డీఈ కృష్ణా రెడ్డి, ఏఈ కిషోర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నేతలు మునగాల మల్లేశ్వరరావు, పచ్చల శ్యాంబాబు, ఈపూరి ఆదామ్, దాసరి వీరయ్య, ఈపూరి రవి, బేతపూడి నరసయ్య, కట్టెపోగు ఉదయ భాస్కర్, ఎండీ ఇక్బాల్, ఆకురాతి రాజేష్, ఎండీ ఫిరోజ్, శేషిరెడ్డి, డాక్టర్ ఈపూరి శేషగిరిరావు, దుగ్గిరాల జెడ్పీటీసీ మేకతోటి అరుణ, సంకె సునీత, మల్లవరపు సుధారాణి, కలకోటి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎం.ఎస్.ఎస్ భవన్ లో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో గుంటూరు పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, నాయకులు కాండ్రు శ్రీనివాసరావు, ఆకుల జయసత్య, పోలుమట్ల ప్రేమ్ కుమార్, అబ్దుల్ మజీద్, తిరువీధుల బాపనయ్య, పందేటి తిరుపతయ్య, తోట పార్థసారథి, గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, మల్లవరపు వెంకట్, కూరపాటి మురళి రాజు, యర్రగుంట్ల భాగ్యారావు, కనికళ్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, నాయకులు వాసా శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు, గాజుల నారాయణస్వామి, శెట్టి రామకృష్ణ, తిరుమలశెట్టి మురళీకృష్ణ, కామేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి నాగేంద్రం, నియోజక వర్గ బీజేపీ కన్వీనర్ పంచుమార్తి ప్రసాద్, సీనియర్ నాయకులు జగ్గారవు శ్రీనివాస రావు, కొండా నవనీత్ కృష్ణా రెడ్డి, కోవిలకారు రాకేష్, తమ్మిశెట్టి వసంత, పడమట రాధాకృష్ణ, జగ్గారావు వెంకట నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి:ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి దళిత ఉప ప్రధాని, రాజనీతి తిగ్నుడు, నిష్కలంక రాజకీయ నేత, ఆత్మగౌరవ ప్రతీక, డా. బాబుజగజ్జీవన్ రామ్ గారి 116 వ జయంతి నేడు. ఈసందర్బంగా రాష్ట్ర, దేశం లోని వివిధ ప్రాంతాల్లో బాబూజీ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం ముదవహం. ఇదే క్రమంలో బుధవారం అనంతపురం నగరంలోని, బాబూజీ ఆదర్శ సేవా సంఘం మరియు డా, బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహ ప్రతిష్ట కమిటీ వారిచే, స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఏర్పాటు చేసిన డా. బాబుజగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఏటా వేడుకలు నిర్వహించే ఆనవాయితీ ప్రకారంగా, కమిటీ వారిచే నిలువెత్తు పూలమాలను అధ్యక్షులు ఎస్పీ పుల్లన్న, కార్యదర్శి కృష్ణమూర్తి ల చేతుల మీదుగా సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బాబుజగజ్జీవన్ రామ్ ఆశయాలు వర్ధిల్లాలని, ఆశయాల సాధన కోసం పాటుపడదాం, బాబూజీ కీ భారతరత్న ఇవ్వాలి అంటూ నినాదాలు చేశారుఈ వేడుకలలో వక్తలు ఎస్పీ పుల్లన్న, కృష్ణమూర్తి, కేపీ నారాయణ స్వామి, గంధం ప్రకాష్ బాబు, చెన్నప్ప లు మాట్లాడుతూ... ఎంతో ప్రతిష్టాత్మకంగా అనంతపురం నగరంలో ఇంత గొప్ప విగ్రహం నెలకొల్పటం హర్షనీయం, డా. అంబేద్కర్ రాజ్యంగ రచన చేసి అట్టడుగు వర్గాలకు రిజర్వేషన్ లు కల్పిస్తే, బాబూజీ వాటికి చట్టబద్ధం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో వాటిని అమలు చేసిన ఘనత బాబూజీదే నన్నారు. ఎంతో సుదీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన ఏకైక నాయకులు బాబూజీ ఒక్కరే నని అంతటి గొప్ప మహనీయుని సేవలు, వారి జీవితం స్ఫూర్తి గా తీసుకొని విద్యార్థులకు పాఠ్యంశం గా చేర్చాలని, అంతేగాక దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ఇచ్చి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మార్కెట్ యార్డు మారెన్న, మద్దిలేటి, మూర్తి తదితరులు సహకరించారు. చివరిగా ఎమ్ ఎస్ రామాంజనేయులు హాజరైన వారికి ధన్యవాదములు తెలిపారు.

# పార్స్ ఆధ్వర్యంలో.. వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం విజయవంతం









(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తే విజయం దానంతట అదే వస్తుందని ఆ విధంగా ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా పనిచేస్తే నిర్ణయించుకున్న సమయానికి ఆశించిన ఫలితాలను పొందవచ్చునని హితవు పలికారు. ఈ శిక్షణా తరగతులలో ఎపి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి.అప్పారావు, మీడియా ఇంఛార్జి గురజాల శ్రీనివాసరావు,ఎపి స్టేట్ కోఆర్డినేటర్ పి.రత్నరాజు పాల్గొన్నారు.










# పరిపాలన దురంధరుడ-పీడిత జనుల హక్కుల పరిరక్షకుడు రాజనీతి కొవిదుడు డా..బాబు జగజ్జీవన్ రామ్

### పూలే –అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) అనంతపురం జిల్లా అధ్యక్షులు వై .యస్ రమేష్ బాబు



అనంతపురం, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి( పార్స్) జాతీయ కన్వీనర్ డా. కటికల శివ భాగ్య రావు ఆదేశాల మేరకు ఈ రోజు అనంతపురం లోని స్థానిక సప్తగిరి సర్కిల్ వద్ద నున్న బాబు జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి ఉత్సవాలు ను పూలే –అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్), వివిధ సంఘాలను కలుపుకొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పూలే –అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై. యస్ రమేష్ బాబు గారు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త .బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చాడు. భారత పార్లమెంట్ లో నలభై ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు .1935 లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకిత మైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడం లో కీలక పాత్ర పోషించారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారు ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. 1946 లో జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి ,భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. భారత దేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడం లో అతను అందించిన సహకారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వశాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలపటంఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం. కావున బాబు జగజ్జీవన్ రామ్ గారి సేవలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి భారతరత్న ప్రకటించాలని పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (పార్స్) తరుపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనునుడిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో పార్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటూరు రామాంజినేయులు, పెద్ద ఓబులేసు, నాగన్న,రాజప్ప, సంజీవరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమతా మూర్తి బాబు జగ్జీవనరామ్ కు ఎపిటిఎఫ్ (1938) నివాళులు



గుంటూరు:– గుంటూరు నందలి హిందూ కళాశాల సెంటర్ నందలి శ్రీ బాబుజగ్జీవనరామ్ విగ్రహానికి ఎపిటిఎఫ్ (1938) గుంటూరు జిల్లా శాఖ పూలమాలలు వేసి జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కట్టెబోయిన నరసింహారావు, గుంటూరు ప్రధాన కార్యదర్శి మేకల సుబ్బారావు, పల్నాడు జిల్లా అధ్యక్షులు శ్రీ బెజ్జం సంపత్ బాబు,గుంటూరు జిల్లా సహాధ్యక్షులు శ్రీ పి.రమేష్, జిల్లా అదనపు కార్యదర్శి శ్రీ మోపిదేవి శివశంకర రావు తదితరులు పాల్లొన్నారు.

# మీ వార్తకు మీరే యజమాని..

### మాస్టర్ కీ టీవీ ఛానల్‌లో మీడియాలో స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోండి..

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలకు.. మూడు కులాలకు అనుకూలమైన వార్తలను మాత్రమే ప్రసారం చేస్తున్నాయి. ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం. ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే..! మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకుమించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి. ఈ వాటాలను 2 విడతలుగా కూడా తీసుకోవచ్చును. మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది. పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం. రండి..అని మాస్టర్ కి టీవీ ఛానల్ చైర్మన్ డా.. కటికల. శివ భాగ్య రావు ఒక ప్రకటనలో తెలిపారు .

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో ఘన నివాళి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా గాంధీనగర్ జింఖానా గ్రౌండ్స్ సమీపాన ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ మరియు బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు మరియు అధ్యక్షులు ఎన్వి రావు. ఈ సందర్భంగా నమ్మి అప్పారావు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన నాయకుడు బాబు జగ్జీవన్ రావ్ అని కొనిఆడారు

## పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116వ జయంతి వేడుకలు విజయవాడ జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.

## కాజల్ అగర్వాల్ గెస్ట్ గా సూపర్ క్వీన్ 2 ప్రారంభోత్సవం ఈ ఆదివారం జీ తెలుగులో!



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి ఏప్రిల్ 5:జీవితంలో విజేతలై నిలిచి ప్రేక్షకుల మనసులలో తమకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న పదిమంది నటీమణులతో 'సూపర్ క్వీన్' అనే రియాలిటీ షోను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకుల అపూర్వ ఆదరణతో విజయవంతమైన ఈ రియాలిటీ షో రెండో సీజన్ మరోసారి మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు వినోదం పంచుతూనే టైటిల్ కోసం పదిమంది మహిళామణుల మధ్య జరిగే పోరాటమే సూపర్ క్వీన్ 2. ఏప్రిల్ 09న మధ్యాహ్నం 12 గంటలకు టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం కానుంది. విజయపథంలో నిలిచిన పదిమంది మహిళల ప్రయాణం మరెందరో మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలవనుంది. సూపర్ క్వీన్ 2 టైటిల్ కోసం జరిగే సమరాన్ని ఆరంభించేందుకు టాలీవుడ్ సూపర్ క్వీన్ కాజల్ అగర్వాల్ అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ, "ఈ ప్రపంచంలో ప్రతి మహిళ ఒక సూపర్ క్వీన్. 10 మంది మహిళలు అందం, తెలివితేటలతో పోటీపడే షో ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉంది.

## తెదేపా ఆధ్వర్యంలో జగజ్జీవన్ రాం జయంతి



భీమవరం, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రమణ్యరాజు అధ్యక్షతన స్థానిక తెదేపా కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రాం 115 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పళ్ళు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టిడిపి అంగన్వాడీ డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బడుగు బలహీనవర్గాల, బహుజనుల స్వేచ్ఛకోసం అంటరానితన నిర్మూలన కోసం అనేక పోరాటాలు నిర్వహించి జాతీయ నాయకునిగా గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా, భారతదేశ ఉపప్రధానిగా, రైల్వేశాఖ మంత్రిగా అనేక పదవులు నిర్వహించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారని వారిని స్మరించుకుంటూ ఘననివాళి అర్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ జగజ్జీవన్ రాం బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి బాబూజీగా ప్రసిద్ధి చెందారని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులతో పాటు ఉపప్రధానిగా సేవలందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు ఎద్దు ఏసుపాదం, మామిడిశెట్టి ప్రసాద్, గునుపూడి తిరుపాల్, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసిమ బేగం, ఎండి షబీనా, బి.పద్మ, మైలబత్తుల ఐజాక్ బాబు, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, యాళ్ళ వెంకటేశ్వరరావు, మాత సురేష్ బాబు, నేలపాటి రవికిరణ్, కొండవీటి శ్రీనివాస్, మాంతి గణపతి, శ్రీనివాస్ చల్లబోయిన గోవింద్, సారిక ఆంజనేయులు, బొత్స వెంకటరమణ, మల్లువలస రాము, జంపన ధనరాజ్, భూపతిరాజు బుజ్జిరాజు, పడమట సోమేశ్వరరావు, అంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో రెండవ సీజన్ ప్రారంభం

గుంటూరు, ప్రజా పాలన ప్రతినిధి: శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో అనే తన జాతీయ విద్య, ఆవిష్కరణ పోటీ రెండవ సీజన్ కోసం ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ వారి స్టార్టప్ హబ్, ఫౌండేషన్ ఫర్ ఇనొవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్ఫర్, ఐఐటి ఢిల్లీలతో భాగస్వామ్యాన్ని శామ్సంగ్ ఇండియా ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారో ద్వారా శామ్సంగ్, భారతదేశపు యువతలో ఆవిష్కారణాత్మక ఆలోచనా సంస్కృతిని, సమస్యా పరిష్కార సంస్కృతిని పెంపొందించటానికి సంకల్పించింది. ఎలక్ట్రానిక్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సెక్రెటరీ అల్కేష్ కుమార్ శర్మ, శామ్సంగ్ నైఋతి ఆసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఒ జాన్ బుమ్ పార్క్ తదితర ప్రముఖుల సమక్షంలో శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో రెండవ సీజన్ను ప్రారంభించారు.

## ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ వ్యాపారి దివస్ తాజా ఎడిషన్ ప్రారంభం

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి : స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బి ప్లాట్‌ఫారమ్‌గా అయిన ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, తన సభ్యులకు పొదుపు, లాభాలను వేగవంతం చేసే లక్ష్యంతో కంపెనీ వార్షిక ఫ్లాగ్‌షిప్ ఈవెంట్ అయిన 'వ్యాపారి దివస్'ని ప్రారంభించామని ప్రకటించింది. ఈనెల మూడు నుంచి 9వ తేదీ వరకు లైవ్ అవుతోంది. ఈ క్యాంపెయిన్ అన్ని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ స్టోర్‌లు, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్, మొబైల్ అప్లికేషన్‌లలో స్టేపుల్స్, పర్సనల్, హెూమ్ కేర్, ఫుడ్, పానీయాలతో సహా అనేక వర్గాలలో అద్భుతమైన డీల్‌లను అందిస్తుంది.

## బాబు జగజ్జీవన్ రావు విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు



గన్నవరం, ప్రజా పాలన ప్రతినిధి : బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా రామవరప్పాడు రింగ్ సర్కిల్లో ఉన్న బాబు జగజ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు మాజీ మంత్రి వర్యులు శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గౌతమ్ రెడ్డి విజయవాడ మేయర్ రాయన్న భాగ్యలక్ష్మి మరియు ప్రజా ప్రతినిధులు విజయవాడ రూరల్ మండలం జడ్పిటిసి కాకర్లమూడి సువర్ణ రాజు ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి రామవరప్పాడు సర్పంచ్ వరి శ్రీదేవి నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు మాజీ కన్వీనర్ ప్రసాదంపాడు ఎంపీటీసీ సభ్యులు దూరు రత్నం సొసైటీ బ్యాంకు చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు రామవరప్పాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట సాంబశివరావు నిడమానూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొగ్గవరపు రాజేంద్రప్రసాద్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ..

# అణగారిన వర్గాల పోరాట యోధుడు: డాక్టర్ జగ్జీవన్ రామ్: జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర



అమలాపురం ఏప్రిల్05 ప్రజాపాలన ప్రతినిధి: అంబేద్కర్ కోనసీమ జిల్లా, బుధవారం ఉదయం స్థానిక జిల్లా అమలాపురం కలెక్టరేట్ ప్రాంగణం లో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్115 వ జయంతి మహెూత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టి బాబు, అడిషనల్ ఎస్పీ లతా మాధురి, డి అర్ ఓ సత్తిబాబు , హితకారిని సమాజం చైర్మన్ కె ముని కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ జ్యోతి లక్ష్మీ దేవి, మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ఆకుమర్తి చిన్న మాదిగ , జెడ్పీటీసీ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు ,జిల్లా అధికారులు,దళిత వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మొదటిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్చంద్ర,ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,ప్రజా ప్రతినిధులు అధికారులు దళిత వర్గ నాయకులు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టరు ధ్యాన్ చంద్ర మాట్లాడుతూ ... 1908 లో బీహార్లో బాబూజీ పుట్టారని చిన్నతనంలోనే సామాజిక న్యాయం మీద అవగాహన పెంచుకున్నారని, బ్రిటిషర్స్ 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని తీసుకువస్తున్న సందర్భంలోనే 'ఆల్ ఇండియా అణగారిన వర్గాల లీగ్'ను ఏర్పాటు చేసి దళిత బహుజన వర్గాలను జాతీయ స్థాయిలో ఐక్యపరచే కార్యాచరణకై ఉద్యమిన్నారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన బాబు జగజీవన్ రామ్ సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆధునిక భారత నిర్మాతల్లో బాబూ జగ్జీవన్‌రామ్ ఒకరని జాతీయోద్యమంలో గాంధీ స్ఫూర్తితో పాల్గొని, దేశ రాజ కీయాల్లో ఒక సరికొత్త నినాదంగా మారారని, రాజ్యాంగ రచనకై ఏర్పాటైన 'రాజ్యాంగ సభ' సభ్యు నిగా బిహార్ నుంచి ప్రాతినిధ్యం వహించారని రాజ్యాంగపరంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని భారత పార్లమెంటులో 50 సంవత్సరాలు పార్లమెంటేరియన్ గా పని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా ఏర్పడిన తర్వాత రెండోసారి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా ప్రజలందరూ తమదైనందిన చర్యలలో సామాజిక న్యాయాన్ని పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భారతదేశం గర్వించదగ్గబడ్డ నాయకుడన్నారు. ఆయన కార్మిక శాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు కార్మిక ప్రజా ప్రయోజనాల కోసం కనీస వేతనాల చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సవరణ) చట్టం, బోనస్ చెల్లింపుల చట్టం వంటి వివిధ కార్మికుల కు ప్రజలకు ఉపయోగపడే చట్టాలను రూపొందించారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని దేశ ప్రజలందరూ ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా అడిషనల్ ఎస్పీ లతా మాధురి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ క్లిష్ట పరిస్థితుల్లో కూడా తన మేధస్సును ఉపయోగించి అత్యున్నత పదవులను అధిరోహించారని కష్టపడితే జీవితంలో సాధించలేనిది అంటూ ఏమీ లేదని ఆయన నుంచి మనమందరం నేర్చుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. మాదిగ జాతీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు ఆకుమర్తి చిన్న మాదిగ మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ ఓటమిరుగని నేత అని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని చిన్న వయసు నుంచి సామాజిక దృక్పథంతో జాతీయ భావంతో మెలిగారని బీహార్లో అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా గెలుపొందారని తెలిపారు.

## భారతీయ వికాసానికి ఆదర్శం గోమాత

### కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతిస్వామి



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి, ఏప్రిల్ 5: మంగళగిరి-తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం గోశాలను మంగళవారం రాత్రి కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి సందర్శించారు. గుంటూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, సాయిమందిరం చైర్మన్ పాతూరి నాగభూషణం, సుధారాణి దంపతులు మందిరం మర్యాదలతో స్వామీజీకి స్వాగతం పలికారు. స్వామీజీ గోశాలలోని గోవులకు పూజలు నిర్వహించారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ భారతీయ విశ్వాసం, భారతీయ విజ్ఞానం, భారతీయ వికాసాలకు ఆదర్శంగా కామధేను స్వరూపం ఉంటుందన్నారు. గో క్షీరం, నెయ్యి దేవాలయాలకు, భక్తుల ఇళ్లకు ఇవ్వడం అనేది సనాతన సంస్కృతికి దోహదం చేస్తుందన్నారు. సాయిమందిరం కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, రాధిక దంపతులు పర్యవేక్షించారు.

## సహస్త్ర చండీ యాగశాల నిర్మాణానికి గణపతి పూజ, భూమి పూజ

### ప్రత్యేక పూజలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం వద్ద జరగనున్న సహస్త్ర చండీ యాగానికి బుధవారం ఉదయం యాగశాల నిర్మాణం కోసం గణపతి పూజ, భూమి పూజ (పౌర్ణమి రోజున) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఏ డి సి పి (క్రైమ్)శ్రీమతి వెంకటరత్నం,నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి అవుతు శైలజా రెడ్డి,45 వ,డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి మైలవరపు రత్న కుమారి,పాల్గొని పూజలు నిర్వహించారు.తొలుత వీరికి శక్తి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు బృందం ఆలయ మర్యాదలతో,మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు దీక్షితులు గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం శాలువాలతో సత్కరించారు.అమ్మవారి చీరలు బహూకరించారు. అనంతరం యాగం ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న కళావేదిక, 72 అడుగుల మహా చండీ మట్టి విగ్రహం ప్రత్యేకతను నిర్వాహకులు ఏ డి సి పి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ లకు వివరించారు.యాగశాల నిర్మాణ భూమి పూజ కోసం శ్రీ కనక దుర్గమ్మ దేవాలయం స్థానాచార్యులు విష్ణు భట్ల శివప్రసాదు శర్మ ప్రత్యేకంగా తన శిష్య బృందంని పంపించారు. శాస్త్రోక్తంగా ఈ పూజలు నిర్వహించారు.

## పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి, ప్రజా పాలన ప్రతినిధి : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన ఉన్నటువంటి శ్రీ గండాలయ్య స్వామి వద్ద జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు.మంగళగిరి కొండపైన గండాలయ్య స్వామి వద్ద ఇటీవల కాలంలో నిర్మించిన అన్న ప్రసాద భవనము నందు ఆర్ ఓ వాటర్ ఫిల్టర్ను, నూతనంగా నిర్మిస్తున్నటువంటి మరుగుదొడ్లను, భక్తుల సౌకర్యార్థం కూర్చోవడానికి చెట్టు చుట్టూ కట్టిన అరుగును, స్వామివారి మండప నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్కే దాతలతో, దేవాలయ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం గండాలయ్య స్వామి వారికి నిర్మిస్తున్న రాతి మండప నిర్మాణ పనులను కొండ క్రింద ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రక్కన స్థలంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆర్కే పరిశీలించారు.

## భారతరత్న సీఎన్ఆర్ రావుతో ఏపీ ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ల భేటీ



మంగళగిరి, ప్రజాపాలన ప్రతినిధి, ఏప్రిల్ 5: రాజధాని అమరావతిలోని ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రొ-వైస్ ఛాన్సలర్ ఆచార్య డి. నారాయణరావుతో పాటు పలువురు ప్రొఫెసర్లు బుధవారం బెంగళూరులోని ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త 'భారతరత్న' సీఎన్ఆర్ రావుతో భేటీ అయ్యారు. బెంగళూరులోని జవహర్ లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ (జేఎన్సీఏఎస్ఆర్) కార్యాలయానికి వెళ్లిన ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లు ఆయనతో సమావేశమై తాము చేపట్టిన, భవిష్యత్ రీసెర్చ్ ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గత ఐదు సంవత్సరాల రీసెర్చ్ ప్రగతిని సీఎన్ఆర్ రావు ప్రశంసించారు. యూనివర్సిటీని నేషనల్ మిషన్స్ తో అనుసంధానం చేసేందుకు అవసరమైన సూచనలు, సలహాలను అందించారు. దేశ ప్రగతికి దోహదపడే పరిశోధక ప్రాజెక్టులపై దృష్టి సారించాలనీ, పరిశోధక విద్యార్థులకు లేబొరేటరీలు, అవసరమైన నిధులను సమకూర్చాలని సీఎస్ఆర్ రావు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం ప్రొ వైస్ ఛాన్సలర్ ఆచార్య నారాయణరావు దుశ్శాలువాతో శాస్త్రవేత్త సీఎస్ఆర్ రావును సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ భేటీలో ఏపీ ఎస్ఆర్ఎం ప్రొఫెసర్లు డాక్టర్ వినోత్ కుమార్, డాక్టర్ అనిల్ సురేశ్, డాక్టర్ మారం పార్థసారధి పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 06, ఏప్రిల్ 2023

## ఆర్టీసిని రక్షించుకుందాం

ఆర్.టి.సి వనంలో అద్దె బస్సులంటే అవి సంస్థలను మింగే భూతాలే. ఈ విషయం ఆర్.టి.సి అధికారులకు అర్థమవుతున్నప్పటికీ అమాయకత్వాన్ని నటిస్తున్నారు. ఒకప్పుడు కేవలం పల్లెవెలుగు బస్సులు మాత్రమే అద్దెకు తీసుకున్నారు. నేడు అవే కాకుండా అన్ని స్పెషల్ పర్పస్ (ఎక్స్‌ప్రెస్/ డీలక్స్ /సూపర్ లగ్జరీ /ఇంద్ర / స్టార్ లైనర్) బస్సులను అద్దెకు తీసుకుంటూ సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. సిబ్బందిని బాగా తగ్గిస్తున్నారు. ఎప్పటికప్పుడు కుదిస్తున్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని మాత్రమే తీసుకుంటున్నారు. దేశ రక్షణకు సైన్యం అవసరం. సంస్థ రక్షణకు కార్మికులు అవసరం. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, రవాణా రంగ విధ్వంసకర విధానాలను అనుసరిస్తోంది. 'మోటారు వాహన సవరణ చట్టం-2019' ద్వారా ఆర్.టి.సి లకు చరమ గీతం పాడాలని చూస్తున్నది. దీనిపై కార్మికుల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గినట్లు నటించినా అందులోని కీలకమైన అంశాలను అమలు చేస్తున్నది. 2022 ఏప్రిల్ ఒకటి నుండి ఈ చట్టాన్ని అమలు చేస్తున్నది. దీని ద్వారా సాధారణ నిర్లక్ష్యాలకు కూడా విపరీతమైన పెనాల్టీలు వేస్తున్నది. మొదటిసారి నిర్లక్ష్యానికి రూ. 500 నుండి రూ. 1000కి పెంచింది. పోలీస్ శాఖకు పెనాల్టీల టార్గెట్లు పెంచారు. దాంతో వాహనదారులు, డ్రైవర్లు పెనాల్టీల దెబ్బకు బెంబేలెత్తుతున్నారు. వెహికల్ స్క్రాపింగ్ పాలసీ.. ఈ చట్టం ద్వారా తొమ్మిది లక్షల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆర్.టి.సి బస్సులను, వాహనాలను స్క్రాప్ చేయాలని ప్రతిపాదించారు. ఈ విధానం ద్వారా వేల ఆర్.టి.సి బస్సులను స్క్రాప్ చేస్తారు. దీంతో ఆర్.టి.సి లకు బస్సులు లేకుండా పోతాయి. వాటి స్థానంలో ప్రైవేటు బస్సులకు, ప్రైవేట్ రవాణా సంస్థలకు పెద్ద పీట వేస్తారు. ఫలితంగా ప్రభుత్వ రంగ రవాణా సంస్థలు కనుమరుగై పోతాయి. ఈ కాలంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత పెరిగింది. అందులో భాగంగా ఆర్.టి.సి లో కూడా ఎలక్ట్రిక్ బస్సులు వస్తున్నాయి. కేంద్రమే సమకూరు స్తున్నది. బస్సులను ఆర్.టి.సి కి ఇవ్వకుండా ప్రైవేట్ కన్సార్టియంలకు ఇస్తున్నారు. వాటికి ఎక్కువ రేటు నిర్ణయిస్తున్నారు. అదంతా ఆర్.టి.సి చెల్లించాలి. కాబట్టి ఆర్.టి.సి కి నష్టం పెరుగుతున్నది. డీజిల్ దెబ్బ.. 2019 నుండి ఇప్పటికి సుమారు 19 సార్లు కేంద్రం డీజిల్ రేట్లు పెంచింది. ఫలితంగా ప్రతి కిలోమీటర్‌పైన ఆర్.టి.సి ఖర్చు పెరిగింది. ఆర్.టి.సి ఎంత ఆదాయం తెచ్చినా నష్టాల్ని చవిచూడ డానికి కారణం డీజిల్ రేట్లు పెరగడం తప్ప మరొకటి కాదు. బల్క్ బయ్యర్ పాలసీ.. ఇదొక విడ్డూరపు పాలసీ. ప్రపంచంలో ఎక్కడైనా టోకు ధరలు తక్కువగా ఉండి రిటైల్ ధరలు ఎక్కువగా ఉంటాయి. కానీ ఇక్కడ రివర్స్‌లో ఉన్నది. బల్క్ బయ్యర్‌కు అంటే పెద్ద మొత్తంలో డీజిల్ కొనేవారికి, ఆర్.టి.సి లకు ఎక్కువ రేటుకు అమ్మాలని కేంద్రం నిర్ణయించింది. ఫలితంగా ఆర్.టి.సి లకు అదనపు భారం పడింది. కేవలం ఆర్.టి.సి లను దెబ్బతీయడానికి కేంద్రం కావాలనే ఈ బల్క్ బయ్యర్ పాలసీని తీసుకొచ్చింది. నిధుల ఎగవేత.. 1950 ఆర్.టి.సి యాక్ట్ ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1:2 నిష్పత్తిలో ఆర్.టి.సి లకు నిధులు సమకూర్చాలి. కానీ 1989 నుండి కేంద్రంగానీ రాష్ట్రంగానీ ఒక రూపాయి కూడా ఆర్.టి.సి లకు పెట్టుబడులు సమకూర్చలేదు. అంటే 34 సంవత్సరాల నుండి కేంద్రం రాష్ట్రం పూర్తిగా నిధులు ఇవ్వలేదు. మన రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల 97 వేల కోట్లు. అందులో ఒక శాతం అంటే 2970 కోట్లు. అంటే 1000 కోట్లు సాలినా ఆర్.టి.సి కి ఇస్తే బడ్జెట్లో కేవలం 0.3 శాతం అవుతుంది. ప్రతి రోజు 75 లక్షల మంది ప్రయాణికులను చేరవేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి కి ప్రభుత్వం బడ్జెట్లో 0.3 శాతం నిధులు కేటాయించలేదా? మరి నిధులన్నీ ఎవరి కోసం ఖర్చు చేస్తున్నారు? కేంద్రం 500 కోట్లు కేటాయించాలి. కేంద్రం, రాష్ట్రం కలిపి సాలీనా 1500 కోట్లు కేటాయించాలి. 34 సంవత్సరాలు నుండి కేంద్ర రాష్ట్రాలు కలిపి 51 వేల కోట్లు రూపాయలు ఆర్టీసీకి నిధులు ఇవ్వలేదు. ఈ 51,000 కోట్ల రూపాయల నిధులు ఆర్.టి.సి తన అంతర్గత వనరుల నుండి అంతర్గత సామర్థ్యం ద్వారా సమకూర్చుకుంది. కానీ ఆర్.టి.సి అప్పుల్లో ఉన్నదని ప్రభుత్వాలు నేడు కోడై కూస్తున్నాయి. ఇది న్యాయమా ?ఎం.వి టాక్స్ వడ్డింపు.. ప్రైవేటు బస్సులకు సీట్ పర్ క్వార్టర్ టాక్స్ విధానం ఉంది. కానీ ఆర్.టి.సి గ్రాస్ కలెక్షన్ మీద టాక్స్ చెల్లించాలనే చట్టం తెచ్చారు. ఫలితంగా ఆర్.టి.సి లపై ఎం.వి టాక్స్ భారం పెరిగింది. ఆర్.టి.సి లు పుంజుకోలేకపోతున్నాయి. తోలుతీస్తున్న టోల్గేట్.. ఆర్.టి.సి లకు టోల్గేట్ల భారం నానాటికి పెరిగిపోతున్నది. నేషనల్ హైవేలు, స్టేట్ హైవేలపై 50 కిలోమీటర్లకు ఒక టోల్గేట్ పెట్టి వాహనదారుల నుండి ముక్కు పిండి టోల్గేట్ వసూలు చేస్తున్నారు. గతంలో 24 గంటల వరకు అప్ అండ్ డౌన్ టికెట్ చెల్లిస్తే సరిపోయేది. కానీ ఇప్పుడు ట్రిప్పు ట్రిప్పుకు టోల్ గేట్ వసూలు చేస్తున్నారు. టోల్గేట్ల నుండి ఆర్.టి.సి లకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. తాజాగా 2023 ఏప్రిల్ ఒకటి నుండి టోల్గేట్ చార్జీలు పెంచాలని కేంద్రం నిర్ణయించింది. నిజానికి ఇప్పుడు పెంచాల్సిన అవసరం లేదు. సిబ్బందిని ఏమైనా పెంచారా? ఉన్న సిబ్బందికి వేతనాలు ఏమైనా పెంచారా? మోనెటైజేషన్ (ఎన్ఎంపి)లో భాగంగా రోడ్లన్నిటినీ కార్పొరేట్లకు కట్టబెట్టాలన్న కుట్ర జరుగుతోంది. రోడ్లను వారు హస్తగతం చేసుకుని తర్వాత చార్జీలు పెంచేకన్నా ముందుగానే టోల్‌గేట్ రేట్లు పెంచి కార్పొరేట్లకు అప్పజెప్పి అప్పనంగా ప్రజల సొమ్ము కార్పొరేట్లకు దోచిపెట్టాలనుకుంటోంది. ఆర్.టి.సి పెద్ద మొత్తంగా టోల్గేట్ అమౌంట్ చెల్లించాల్సి వస్తోంది. సంస్థపై ఆర్థిక భారం పడుతున్నది. ఆర్.టి.సి స్థలాల అన్యాక్రాంతం- అద్దె బస్సులు.. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి 129 డిపోలు బస్ స్టేషన్లతో దివ్యంగా ఉంది. నగరాల నడిబొడ్డులో ఉన్న ఇలాంటి స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయి. ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ల పేరుతో బస్టాండ్లను 44 సంవత్సరాల పాటు బడా వ్యాపారవేత్తలకు లీజుకు ఇస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆర్.టి.సి మునుగడ ఎలా సాధ్యం ? ఆర్.టి.సి వనంలో అద్దె బస్సులంటే అవి సంస్థలను మింగే భూతాలే. ఈ విషయం ఆర్.టి.సి అధికారులకు అర్థమవుతున్న ప్పటికీ అమాయకత్వాన్ని నటిస్తున్నారు. ఒకప్పుడు కేవలం పల్లెవెలుగు బస్సులు మాత్రమే అద్దెకు తీసుకున్నారు. నేడు అవే కాకుండా అన్ని స్పెషల్ పర్పస్ (ఎక్స్‌ప్రెస్/ డీలక్స్ /సూపర్ లగ్జరీ /ఇంద్ర / స్టార్ లైనర్) బస్సులను అద్దెకు తీసుకుంటూ సంస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. సిబ్బందిని బాగా తగ్గిస్తున్నారు. ఎప్పటికప్పుడు కుదిస్తున్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని మాత్రమే తీసుకుంటున్నారు. దేశరక్షణకు సైన్యం అవసరం. సంస్థ రక్షణకు కార్మికులు అవసరం. ఆర్థిక దోపిడి.. 2020 జనవరి తరువాత ఆర్.టి.సి కార్మికులకు ఒక్క రూపాయి జీతం పెరగలేదు. 10.1 శాతం డిఏ పెండింగ్‌లో ఉంది. ఎన్‌కాష్మెంట్ ఇవ్వలేదు. ఆరు ఎన్‌కాష్మెంట్లు ఇవ్వాలి. 2017 సంవత్సరపు పేఅరియర్లు ఇవ్వలేదు. ఏ విధమైన అలవెన్స్‌లు ఇవ్వడం లేదు. హెచ్ఆర్ఏ 4 శాతం తగ్గించారు. పాత ఫిట్మెంట్లో 1.6 బేసిక్ తగ్గించారు. 2020 జనవరి నుండి ఏ విధమైన ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది.

# పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల భ్రమ



సంపన్న దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులకు డిమాండ్ కల్పించడానికి, తద్వారా సంపన్న దేశాలలో అదనపు ఉద్యోగాలు కల్పించడానికి సామ్రాజ్యవాదులు తాము ఆక్రమించుకున్న వలసలలో చేతి వృత్తిదారులను, చిన్న తరహా ఉత్పత్తిదారులను భారీ స్థాయిలో దెబ్బ తీశారు. అంటే ఒకవిధంగా సామ్రాజ్యవాదం సంపన్న దేశాలలోని నిరుద్యోగాన్ని వలస దేశాలలోకి ఎగుమతి చేసిందన్నమాట. ఆ వలస దేశాలకు తమ తమ ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోగలిగిన సత్తా లేదు. అవన్నీ సంపన్న దేశాల ఆధీనంలోనే ఉండేవి. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందితే మొదట్లో కార్మికులు నష్టపోయినా, ఆ తర్వాత వారూ ప్రయోజనం పొందుతారన్న అభిప్రాయం పూర్తిగా తప్పు. సామ్రాజ్యవాద దోపిడీ పద్ధతుల కారణంగా ఒకానొక ప్రత్యేక, చారిత్రిక పరిస్థితుల్లో యూరప్ ఖండంలోని కార్మికుల స్థితిగతులు పైన వివరించిన విధంగా మెరుగుపడడం సంభవించిందే తప్ప అదేదో పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమంలో జరిగినది కాదు. పెట్టుబడిదారీ విధానం మొదలైన తొలి కాలంలో అది నిరుద్యోగాన్ని పెంచుతుందని, దాని వలన పేదరికం పెరుగుతుందని...కాని, మొదట్లో కలిగిన ఈ నష్టాన్ని ఆ తర్వాత అది అభివృద్ధి చెందుతున్న కాలంలో పూడ్చివేస్తుందని చాలామందిలో ఒక అభిప్రాయం ఉంది. మొదట్లో ఉపాధి పోగొట్టుకున్నవారంతా ఆ తర్వాత కాలంలో ఉద్యోగాలు పొంది కార్మికులుగా తిరిగి పనుల్లో చేరుతారని, నిరుద్యోగం తగ్గడంతో వేతనాలు పెరగడం ప్రారంభమౌతుందని, వేతనాలు పెరుగుతున్నకొద్దీ కార్మికుల ఉత్పాదకత కూడా పెరుగుతుందని వారు భావిస్తారు. గత చరిత్ర అనుభవాలు కూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నట్టు పైకి చూస్తే అనిపిస్తుంది కూడా. మార్క్సిస్టు చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్‌బామ్ అంచనా ప్రకారం పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం మొదలైన తర్వాత బ్రిటన్ లో నిరుద్యోగం పెరిగింది. కాని 19వ శతాబ్దపు నడిమి కాలం నాటికల్లా పరిస్థితులు మెరుగుపడ్డాయి. కార్మిక వర్గానికి అనుకూలంగా మారాయి. ఈ విధమైన దృక్పథం ఉంటే పెట్టుబడిదారీ విధానానికి పరివర్తన చెందే సమయంలో ఎన్ని కష్టాలు కలిగినా, ఆ తర్వాత పెట్టుబడిదారీ విధానం వలన కార్మికులకు కూడా ప్రయోజనాలు ఉంటాయి అన్న నిర్ధారణకి వస్తాం. ఈ విధమైన అవగాహన మొత్తంగానే తప్పు. పెట్టుబడిదారీ విధానం తాను తొలుత కార్మికవర్గానికి కలిగించిన నష్టాన్ని ఆ తర్వాత కాలంలో పూడ్చి వారికి మెరుగైన పరిస్థితులు కల్పిస్తుంది అని భావించడానికి ఎటువంటి సిద్ధాంత ప్రాతిపదికా లేదు. కార్మికుల స్థితిగతులలో తర్వాత కాలంలో కనిపించిన మెరుగుదలకు, పెట్టుబడిదారీ విధానపు సహజ సద్యోజనిత స్వభావానికి ఎటువంటి సంబంధమూ లేదు. ఇంగ్లీషు ఆర్థిక శాస్త్రవేత్త డేవిడ్ రికార్డో పరిశ్రమల్లో యంత్రాలను వినియోగించడం మొదలుపెట్టిన తొలిరోజుల్లో ఈ విధమైన వాదన ముందుకు తెచ్చాడు. మొదట్లో యంత్రాల వలన కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి కష్టాలపాలౌతారని, కాని ఆ తర్వాత లాభాలరేటు పెరిగి పెట్టుబడి ఎక్కువగా పోగుబడుతుందని, దానితో మరిన్ని ఎక్కువ పరిశ్రమలు వస్తాయని, వాటిలో గతంలో ఉద్యోగాలు పోగొట్టుకున్న వారందరికీ మళ్ళీ ఉపాధి లభించడమేగాక వారి స్థితిగతులు బాగా మెరుగు పడతాయని రికార్డో ప్రతిపాదించాడు. కార్మికుల జనాభా మరీ ఎక్కువగా పెరిగిపోకుండా ఉండేవిధంగా వాళ్ళు తమను తాము నియంత్రించుకుంటే వారి వేతనాలు పెంచుకోవచ్చునని కూడా ఆయన చెప్పాడు. రికార్డో వాదనలో రెండు లోపాలు ఉన్నాయి. పరిశ్రమల్లో యంత్రాలను ప్రవేశపెట్టడం అనేది ఒకే ఒక్కమారు జరిగే ప్రక్రియగా ఆయన అభివర్ణించాడు. కాని వాస్తవంగా పెట్టుబడిదారీ వ్యవస్థలో కొత్త కొత్త యంత్రాలను, నూతన ఉత్పత్తి ప్రక్రియలను ప్రవేశపెట్టడం అనేది నిత్యం జరుగుతూనే వుంటుంది. యంత్రాలను మొదట ప్రవేశపెట్టినప్పుడు పెట్టుబడిదారుల లాభాల రేటు పెరగడం అనేది జరిగినా, వారి వద్ద పెట్టుబడి ఎక్కువగా పోగుబడినా, దాని ఫలితంగా అంతకు ముందు కోల్పోయిన ఉద్యోగాలన్నీ మళ్ళీ రావడం అనేది ఎన్నటికీ జరగదు. ఎందుకంటే ఈ లోపునే మళ్ళీ కొత్త యంత్రాలను ప్రవేశపెట్టడం అనేది జరిగిపోతూ వుంటుంది. అందుచేత ఈ విషయాన్ని నిరంతరం మారుతూ వుండే క్రమంలోనే చూడాలి. పరిశ్రమల్లో పెట్టే పెట్టుబడి వృద్ధి చెందే రేటు 'జి' అనుకుందాం. అప్పుడు ఉత్పత్తి వృద్ధిరేటు కూడా 'జి' యే ఉంటుంది (ఒకవేళ సాంకేతిక పరిజ్ఞానం పెంచడం కోసం అదనపు పెట్టుబడి పెట్టినా, దాని వలన శ్రామికులకు చెల్లించే వేతనాలు ఆ మేరకు తగ్గుతాయే కాని ఉత్పత్తి అయ్యే సంపదలో వృద్ధిరేటు మాత్రం పెట్టుబడిలో వృద్ధిరేటు ఎంత ఉంటుందో, అదే మోతాదులో ఉంటుంది). శ్రామిక ఉత్పాదకత వృద్ధిరేటు 'పి' అనుకుందాం. అప్పుడు అదనపు కార్మికుల అవసరం పెరిగే రేటు జి-పి ఉంటుంది. కార్మికుల జనాభా పెరిగే రేటు 'ఎన్' అనుకుంటే జి-పి కన్నా ఎన్ తక్కువ ఉన్నప్పుడే నిరుద్యోగం తగ్గుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో జి-పి విలువ ఎన్ ను దాటి ఉండేట్టు చూసే ఏర్పాటు ఏదీ లేదు. కార్మికుల ఉత్పాదకత పెరుగుతూ మరోవైపు నిరుద్యోగం రేటు కూడా పెరుగుతూ వుంటే (అప్పుడు వేతనాల రేటు కనీస స్థాయిలోనే ఎప్పుడూ ఉండిపోతుంది) లాభాల రేటు పెరుగుతూ పోతుంది. దానివలన అదనపు పెట్టుబడి పోగుబడుతుంది. దానిని వినియోగించినప్పుడు కొత్త ఉద్యోగాలు వస్తాయి. అప్పుడు నిరుద్యోగం పడిపోతుంది. – రికార్డోను సమర్థించేవారి వాదన ఈ విధంగా ఉంటుంది. ఇక్కడే రికార్డో వాదనలోని రెండో సమస్య ముందుకొస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి అయే సరుకులకు డిమాండు ఎప్పుడూ పెరుగుతూనే వుంటుంది అని రికార్డో భావించాడు. అందువలన ఉత్పత్తి పెరిగితే దాని ఫలితంగా లాభాలు పెరుగుతాయని, దానివలన అదనపు పెట్టుబడి పోగుబడుతుందని, ఈ ప్రక్రియకు ఎటువంటి ఆటంకమూ ఉండదని అతను భావించాడు. "సరుకులు ఎంత ఎక్కువగా మార్కెట్ లోకి వస్తే అంత ఎక్కువ డిమాండ్ వాటికి ఉంటుంది" అన్న సూత్రాన్ని అతను విశ్వసించాడు. కాని లాభాలు రావాలంటే ఎక్కువ సరుకులు ఉత్పత్తి చేసినంత మాత్రాన సరిపోదు. అవన్నీ అమ్ముడుపోయినప్పుడే వాస్తవంగా పెట్టుబడిదారుడికి లాభం పోగుపడుతుంది. ఉత్పత్తి అయిన సరుకులన్నీ అమ్ముడుపోవాలంటే అది కొనుగోలుశక్తిని బట్టి ఉంటుంది. కొనుగోలుశక్తి వేతనాల రేటుని బట్టి ఉంటుంది. మరి వీలైనంత తక్కువ స్థాయిలో వేతనాలను ఉంచాలని పెట్టుబడిదారులు నిరంతరం ప్రయత్నిస్తూ ఉన్నప్పుడు మార్కెట్ లో డిమాండ్ నిరంతరం పెరగడానికి గ్యారంటీ ఏమిటి? అందుచేత సాంకేతిక పరిజ్ఞానం పెరిగి దాని ఫలితంగా నిరుద్యోగం పెరిగితే, ఆ విధంగా ఉద్యోగాలను పోగొట్టుకున్నవారిని తిరిగి ఉద్యోగాలలో పెట్టుకోడానికి పెట్టుబడిదారీ వ్యవస్థలో ఎటువంటి ఏర్పాటూ లేదు. అందుచేత పెట్టుబడిదారీ విధానం ప్రారంభదినాల్లో కార్మికులకు నష్టం కలిగించినా, తర్వాత అది పుంజుకున్నాక కార్మికులకు మేలు జరుగుతుందన్న రికార్డో వాదనకు ఎటువంటి సైద్ధాంతిక ప్రాతిపదికా లేదు. కాని వాస్తవ చరిత్ర చూస్తే సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందడం జరిగాక అక్కడి కార్మికుల స్థితిగతులు మెరుగుపడ్డాయి. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి? యూరప్ ఖండం లోని కార్మికులు చాలా భారీ సంఖ్యలో "కొత్త ప్రపంచానికి" (అంటే అమెరికా ఖండానికి) వలసలు పోయారు. ఈ వలసలు మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యేదాకా (1914) కొనసాగాయి. 19వ శతాబ్దంలో నెపోలియన్ యుద్ధం నాటినుండి మొదటి ప్రపంచయుద్ధం దాకా మధ్య కాలంలో దాదాపు 5 కోట్ల మంది యూరోపియన్ కార్మికులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి దేశాలకు వలసలు పోయారని ఆర్థికవేత్త ఆర్థర్ లూయిస్ అంచనా వేశాడు. ఈ వలసలు "అధిక వేతన" వలసలు. అంటే ఆ కార్మికులు అంతవరకూ ఉండిన స్వస్థలాల్లోనూ, అదే విధంగా వాళ్ళు వలసలు పోయిన కొత్త ప్రదేశాల్లోనూ వేతనాలు అధికస్థాయిలో ఉన్నాయి. ఇదే కాలంలో "అల్ప వేతన" వలసలు కూడా మరోవైపు కొనసాగాయి. ఈ రెండో తరహా కార్మిక వలసలు ఉష్ణ, సమశీతోష్ణ ప్రదేశాలైన ఇండియా, చైనా వంటి దేశాలనుండి ఫిజీ, మారిషస్, వెస్ట్ ఇండీస్, తూర్పు ఆఫ్రికా, నైరుతి అమెరికా వంటి ఉష్ణ, సమశీతోష్ణ ప్రదేశాలకు జరిగాయి. ఇక్కడ ఆ కార్మికుల స్వంత దేశాలలోనూ, వాళ్ళు వలసలు వచ్చిన దేశాల్లోనూ వేతనాల స్థాయి తక్కువగానే ఉంది. ఈ కార్మికులను శ్వేతజాతి కార్మికులు వలసలు వచ్చిన ప్రదేశాలకు రానివ్వలేదు (ఇప్పటికీ కోరుకున్న వారందరినీ అక్కడికి వలసలు రానివ్వడం లేదు). ఇలా ఒకవైపు అధిక వేతన వలసలు, మరోవైపు అల్పవేతన వలసలు ఎందుకు జరిగాయి? దీనికి లూయిస్ చెప్పిన సమాధానం ఏమిటంటే, ఆ కాలంలో బ్రిటన్ లో వ్యవసాయ విప్లవం జరిగి, తక్కిన యూరప్‌కంతటికీ విస్తరించింది అని, దాని వలన గ్రామీణ కార్మికులకు యూరప్ లో ఆదాయాలు బాగా పెరిగాయని అతను అన్నాడు. కాని ఆ విధమైన వ్యవసాయ విప్లవం ఏదీ బ్రిటన్ లో జరిగిన దాఖలాలు లేవు. మరి అసలు కారణం ఏమిటి? అధిక వేతన వలసల విషయంలో జరిగినదేమంటే యూరప్ నుండి వలసలు పోయినవారు అమెరికా, ఆస్ట్రేలియా తదితర ప్రదేశాలలోని స్థానికులను వారి వారి భూముల నుండి తరిమివేసి ఆక్రమించుకుని వ్యవసాయదారులుగా స్థిరపడి అధిక ఆదాయాలు ఆర్జించసాగారు. మరోవైపు యూరప్ లో కార్మికవర్గం సంఖ్య వలసల కారణంగా తగ్గిపోయింది. అందుచేత ఇక్కడ కూడా కార్మికుల వేతనాలను పెంచక తప్పలేదు. ఒక శీతల దేశం నుండి మరొక శీతల దేశానికి జరిగిన వలసలు భారీ స్థాయిలో ఉన్నాయి. 1820 నుండి 1915 మధ్య బ్రిటన్ లో ఎంత మేరకు జనాభా పెరిగిందో, అందులో సగం మేరకు అక్కడి నుండి వలసలు పోయారు. ఇటువంటి స్థాయిలోనే మన దేశంలో కూడా వలసలు జరిగివుంటే స్వతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటివకూ దాదాపు 50 కోట్ల మంది వలసలు పోయివుండాలి (యూరప్ లో జరిగిన వలసల ప్రభావం ఎంత బలంగా ఉండిందో బోధపడడానికి ఈ పోలిక చూపడం జరిగింది.). ఆ విధంగా ఇతర దేశాలకు తరలిపోవడానికి యూరోపియన్ కార్మికులకు లభించిన అవకాశాలు వారి స్థితిగతులు బాగా మెరుగుపడడానికి దోహదం చేశాయే తప్ప పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి క్రమంలో స్వత:సిద్ధంగా కార్మికుల స్థితి గతులను మెరుగుపరిచే ఏర్పాటు అంటూ ఏదీ లేదు. ఇలా వేరే దేశాలకు పోయి అక్కడి స్థానికులను వెళ్ళగొట్టి వారి భూములను ఆక్రమించుకునే అవకాశం సామ్రాజ్యవాద దురాక్రమణ స్వభావం నుంచి వచ్చింది. సామ్రాజ్యవాద దోపిడీ పద్ధతుల కారణంగా సంపన్న దేశాలలోని కార్మికుల స్థితిగతులు మెరుగుపడే అవకాశం వచ్చింది. ఇది కేవలం స్థానికులనుండి భూములను లాక్కోవడం ద్వారా మాత్రమే కాదు. సంపన్న దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులకు డిమాండ్ కల్పించడానికి, తద్వారా సంపన్న దేశాలలో అదనపు ఉద్యోగాలు కల్పించడానికి సామ్రాజ్యవాదులు తాము ఆక్రమించుకున్న వలసలలో చేతివృత్తిదారులను, చిన్న తరహా ఉత్పత్తిదారులను భారీ స్థాయిలో దెబ్బ తీశారు. అంటే ఒకవిధంగా సామ్రాజ్యవాదం సంపన్న దేశాలలోని నిరుద్యోగాన్ని వలస దేశాలలోకి ఎగుమతిచేసిందన్నమాట. ఆ వలస దేశాలకు తమ తమ ఆర్థిక వ్యవస్థలను కాపాడుకోగలిగిన సత్తా లేదు. అవన్నీ సంపన్న దేశాల ఆధీనంలోనే ఉండేవి. అందుచేత పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందితే మొదట్లో కార్మికులు నష్టపోయినా, ఆ తర్వాత వారూ ప్రయోజనం పొందుతారన్న అభిప్రాయం పూర్తిగా తప్పు. సామ్రాజ్యవాద దోపిడీ పద్ధతుల కారణంగా ఒకానొక ప్రత్యేక, చారిత్రిక పరిస్థితుల్లో యూరప్ ఖండంలోని కార్మికుల స్థితిగతులు పైన వివరించిన విధంగా మెరుగుపడడం సంభవించిందే తప్ప అదేదో పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమంలో జరిగినది కాదు. దీనిని బట్టి యూరప్ ఖండంలోని కార్మికులు సామ్రాజ్యవాద దోపిడీ పట్ల మెతకగా ఉంటారన్న అభిప్రాయానికి రాకూడదు. సామ్రాజ్యవాద దోపిడీ విధానం నడిచే తీరు ఇలానే ఉంటుంది.

# మహిళల ఆర్ధికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం: చీఫ్ విప్ ముదునూరి




నరసాపురం, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :మహిళలు ఆర్థిక స్వయం సమృద్ధి సాధించేందుకు డ్వాక్రా, పొదుపు సంఘాల మహిళలే యజమానులుగా జగనన్న ఆసరా మహిళా మార్ట్ల ఏర్పాటు ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద ఆధునీకరించిన డ్వాక్రా భవనంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆసరా మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, సెర్ప్ సీఈవో ఎ.యం.డి. ఇంతియాజ్, జిల్లా కలెక్టరు ప్రశాంతితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా డ్వాక్రా మహిళలే యజమానులుగా జగనన్న ఆసరా మహిళా మార్ట్ పేరుతో సూపర్ మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వైఎస్సార్ జిల్లా పులివెందులలో పైలట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్ విజయవంతమైందని అన్నారు. జిల్లాలో మొదటిసారిగా నరసాపురం నియోజకవర్గంలో తొలి మహిళా మార్టును ఏర్పాటు చేయడం శుభపరిణామమని పట్టణ, గ్రామ మహిళా సమాఖ్యలో సభ్యులుగా ఉన్న మహిళలే ఈ మహిళా మార్ట్‌కు యజమానులని ప్రతి పట్టణ ప్రాంతంలో డ్వాక్రా సంఘాలతో కూడిన పట్టణ మహిళా సమాఖ్య యూనిట్‌గా దీన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్ మాట్లాడుతూ మహిళా మార్టుకు అవసమైన సరుకుల సరఫరా కోసం కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకునేందుకు మెప్మా, వెలుగు శాఖలు సహకరిస్తుందని కార్పొరేట్ సంస్థలు నిర్వహిస్తున్న సూపర్ మార్కెట్లకు దీటుగా జగనన్న మహిళా ఆసరా మార్టులు ఉంటాయన్నారు. సెర్ప్ సిఈవో ఏ.యం.డి ఇంతియాజ్ మాట్లాడుతూ మహిళలకు సాధికారత, సముచితస్థానం కల్పించేందుకు ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని దీనిలో భాగమే జగనన్న చేయూత మహిళా మార్ట్ అని అన్నారు. జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో తణుకు, నరసాపురంలో మహిళ మార్టులు పైలెట్ ప్రాజెక్టుగా మంజూరుకాగా తొలి మార్టు నరసాపురంలో ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తంచేశారు. మహిళల ఆర్థిక స్వయం సమృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎం. సూర్య తేజ, డి.ఆర్.డి.ఏ పిడి యం ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం. నాగ లత, డ్వామా పిడి రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, జడ్పిటిసి బొక్కా రాధా కృష్ణ, నాయకులు దొంగ మురళీ కృష్ణ, ఏపి యంపి. పద్మ, డ్వాక్రా, పొదుపు సంఘాల నాయకురాలు, సభ్యులు, పాల్గొన్నారు.

## కుమారదేవంలో జగజ్జివనరావు జయంతి వేడుకలు



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలంలోని కుమారదేవం గ్రామంలో బాబు జగజ్జివనారావు జయంతి వేడుకలను తిగిరిపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత న జరుపుకున్నారు, ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ భర్త కాసాని దుర్గారావు పాల్గొని జగజ్జివనారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, దుర్గారావు మాట్లాడుతూ దళిత సోదరులు అందరూ కలిసి కట్టుగా వుండడాలని అన్నారు, తిగిరిపల్లి శ్రీనివాసరావుమాట్లాడుతూ అణగారిన కులాలు గా అగ్రకులాల వారికిఎన్నాళ్ళు సేవలు చేస్తామని ఇప్పటికైనా మనలో మార్పు రావాలని అన్నారు, ఈకార్యక్రమానికి కొవ్వూరు మండల యం.అర్.పి.ఎస్ కన్వీనర్ ముప్పిడి డానియేలు, కో కన్వీనర్ చిడిపి కార్తీక్ బాబు,వార్డు మెంబర్లు కండవల్లి నిర్మలకుమారి, తిగిరిపల్లి సుబ్బారావు, గెడ్డం రామరాజు, చిర్రా సముద్రం, ఈతకోట మోహనరావు, చిడిపి తేజ,కండవల్లి రవి,కండవల్లి రాజు,పెంటపాటి కృష్ణ పాల్గొన్నారు.

## రాజోలులో శాసనసభ్యులు మానేపల్లి వేమా ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రాయ్ జయంతి వేడుకలు



రాజోలు ఏప్రిల్ 05 ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం రాజోలు తేనేటి నగర్ లో బాబు జగజ్జీవన్ రాయ్ 115వ జయంతి వేడుకలు మాజీ శాసనసభ్యులు మరియు బిజెపి నాయకులు మానేపల్లి అయ్యాజీ వేమా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు తేన్నీటి కిషోర్, స్థానిక సర్పంచ్ రేవు జ్యోతి ,మాజీ సర్పంచ్ మట్టా ఏడుకొండలు, బీజేపీ అధ్యక్షుడు పితాని శ్రీను పాల్గొన్నారు.

## ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కావద్దు



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి: ఏర్పేడు మండల కేంద్రమైన ఏర్పేడు లో పెన్షన్లు పంపిణీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నల్ల పాలెం శివయ్య,సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ ఈనెల సెలవు దినాలు కాబట్టి పెన్షన్ను పేద ప్రజలకు సకాలంలో అందజేయలేకపోయామని, ఇకనుంచి ప్రతి నెల ఒకటవ తేదీ జగన్మోహన్ రెడ్డి పెన్షన్ యధావిధిగా పంపిణీ చేస్తారని ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురూ కాకుండా ఉండాలని రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపిస్తే మరిన్ని అవకాశాలు పెన్షన్ పెరిగే అవకాశాలు ఉన్నాయని సర్పంచ్ శివయ్య ప్రజలకు తెలియజేశారు.

## యువగళంలో పాల్గొన్న మాధవ నాయుడు



నరసాపురం, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసీపీ ప్రభుత్వ అవినీతిని ఎండగడుతూ ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ప్రవేశించిన నేపథ్యంలో బుధవారం నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, పరిటాల శ్రీరామ్ లతో కలిసి యువగళం పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్ కు సంఘీభావం తెలిపారు.

## ఉప ప్రధాని బాబు జగజ్జీవన్‌రామ్ 115వ జయంతి మహోత్సవం



అమలాపురం ఏప్రిల్05 ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో అమలాపురం పట్టణం లో దేశ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్115 జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం, అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ అని రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు బుధవారం స్థానిక గడియారం సెంటర్ వద్ద బాబూ జగజీవన్ రామ్ 115 వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహా నికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆచరణలోనికి తేవడం లోజగజ్జీవన్ రామ్ విశేషంగా కృషి సల్పారన్నారు. ఏప్రిల్ నెల అంతా మహనీయుల పుట్టినరోజులతో పండగ వాతావరణం నెలకొందన్నా రు. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడను, సంఘ సంస్కర్త. రాజకీయ వేత్త అన్నారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడన్నా రు .భారత పార్లమెంటులో సుదీర్ఘ కాలం కాలం వివిధ మంత్రి పదవు లు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడన్నా రు. అంటరాని వారి సమానత్వం కోసం, అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించ డంలో అతను కీలక పాత్ర పోషించా డన్నారు.బాబు జగజ్జీవన్ రామ్ గొప్ప అధ్యయనశీలని షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల హక్కులు, అభివృద్ధికి తీవ్రం గా కృషి చేసిన మహనీయుడన్నారు. మూఢ నమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్ రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుం దన్నారు. స్ఫూర్తిదాత, ఆదర్శనీయు డు, ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి, చెల్లుబోయిన శ్రీని వాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ కు తెదేపా నేతల నివాళి



నరసాపురం, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమసమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడని కొనియాడారు. జగ్జీవన్ రామ్ చిన్నవయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఐదు దశాబ్దాల పాటు ఎన్నో పదవులలో రాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆయనను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు బర్రె ప్రసాదు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సంకు భాస్కర నాయుడు, అందే రామకృష్ణ, ముస్కుడి రవి, గుడాల నాని, గల్లా బాబ్జి, సుంకరపు శ్రీరామచంద్రుడు, హుస్సేన్, రేపు పద్మారావు, ఉల్లంపర్తి సత్యనారాయణ, నక్కా ఆనందబాబు, మల్లాడి మూర్తి, కొలచన పద్మ, గుడాల సునీత, బస్వాని నాగమణి, దొంగ పద్మారావు, షేక్ అలీషా, లక్ష్మణ్, విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ అమూల్యరత్న బాబు జగ్జీవన్ రామ్ బిజెపి నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి.) : బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భారతీయ జనతాపార్టీ పల్నాడు జిల్లా మోర్చా అధ్యక్షుడు మేళం మధుబాబు ఆధ్వర్యంలో పల్నాడు రోడ్ లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతి వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భారతీయ జనతాపార్టీ నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ భారత అమూల్య రత్న బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో జరిగిన స్వాతంత్రోద్యమం, కుల నిర్మూలన కోసం జరిగిన సామాజిక సంస్కరణల ముద్దుబిడ్డ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని,దేశ పునర్నిర్మాణం లో ముడిపడిన జగ్జీవన్ రామ్ జీవితం రాజకీయ,సామాజిక, చారిత్రక ప్రాధాన్యం కలిగి ఉందని అన్నారు.జగ్జీవన్ రామ్ ను స్మరించుకోవటం అంటే భారత దేశ స్వాతంత్ర్య, సామాజికోద్యమ ప్రాంగణాన జరిగిన ఉప్పొంగిన సమరోఖ్య సమున్నత ఘట్టాలను గుర్తుచేసుకోవటమే అని , బాబు జగ్జీవన్ రామ్ గారు భారత రిపబ్లిక్ తొలి సభ (1952)లో ప్రవేశించాక వరుసగా ఎనిమిది సార్లు గెలిచారులిముప్పయి మూడు సంవత్సరాలు కేంద్ర మంత్రిగా,దేశ ఉప ప్రధాని గా దేశంలో ప్రజారాజ్య నిర్మాణానికి నిరంతరం కృషి సాగించారనిఅందుకే ఆయన యావత్ ప్రపంచం గుర్తించిన భారత అమూల్య రత్నం గా గౌరవించపడ్డారని తెలిపారు.ఈ జయంతి కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకుమాను వెంకట కోటేశ్వరరావు, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమ్మా జిలాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కామినేని హనుమంతరావు, ఓబీసీ మోర్చా మల్లె గోపి,పట్టణఅధ్యక్షుడు వీరమల వెంకటేశ్వరరావు, మైనార్టీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ హసన్,శ్రీ నూతక్కి బ్రహ్మయ్య మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ స్థాపనకై కృషిచేసిన కృషి బలుడు బాబు జగ్జీవన్ రామ్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత్ తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషి చేసిన కృషివలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 116 జయంతి సందర్భంగా స్థానిక నరసరావుపేట గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి . ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ భారతదేశంలోని ఎక్కడో మారుముల ప్రాంతమైన బీహార్ లో అయన జన్మించి మొదటినుంచి ఎన్నో కష్టాలను ఎదురుకొని దళితులకు స్వేచ్ఛ స్వాతంత్రం కోసం బాబు జగజ్జివన్ రావు ఎంతగానో కృషిచేసారని అయన అన్నారు. దళిత జాతికి రెండు కళ్ళు అయినా బాబు జగజ్జివన్ రావు, నావభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ లు ఇరువురు ఏప్రిల్ నెలలోనే జన్మించారాని దళితులకు నిజమైన పండగ ఏప్రిల్ మాసమని అయన అన్నారు. అతి చిన్న వయస్సులోనే అసెంబ్లీలో అడుగుపెట్టి జీవితాంతం పార్లమెంట్ మెంబెర్ గా కేంద్ర రక్షణ మంత్రిగా భారతదేశ ఉపప్రధానిగా పనిచేసి దేశ అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి జగజ్జివన్ రావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 115 జయంతి. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు



అయినవిల్లి ఏప్రిల్ 05 ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్ లో స్వర్గీయ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి స్థానిక జడ్పిటిసి గన్నవరపు శ్రీనివాసరావు పూలమాల ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దీక్షితులు, సర్పంచులు కాకర శ్రీనివాస్, కాశి? వి సత్యనారాయణ, కొనే సునీత సుబ్బలక్ష్మి శేఖర్, బొంతు మని శ్రీనివాస్, ఎంపీటీసీలు గుత్తుల శ్రీరామమూర్తి, జలగం హేమలత మాజీ సొసైటీ చైర్మన్ కాకిలేటి శ్రీనివాస్, కమీడీ వెంకటేశ్వరరావు, కన్నిడి బుల్లి అబ్బులు, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇఎస్ సిబ్బంది, డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



భీమవరం, ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు బుధవారం వైసిపి పార్టీ ఆధ్వర్యంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలువురు పార్టీ నాయకులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మావుళ్ళమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, గంటా సుందర్ కుమార్, జంగం మాణిక్యాలరావు, పాలవెల్లి మంగ, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, బూరా బత్తుల రామ్మూర్తి, పెచ్చేటి ప్రసాద్, గాదిరాజు రామరాజు, నూకల కనకారావు, కర్రెడ్డి సీతారామయ్య, శ్రీనివాసరాజు, కట్టా రవికుమార్ తదితరలు పాల్గొన్నారు.

# భారత జాతీయ ఆణిముత్యం బాబు జగ్జీవన్ రామ్

## నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5 (ప్రజా పాలన ప్రతినిధి.): స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది, భారత జాతి ఆణిముత్యం, బాబూ జగజ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి.నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ .భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలను పల్నాడు రోడ్డులోని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన సామాజిక, రాజకీయ జీవితం గడిపిన భారత జాతి ఆణిముత్యం బాబూ జగజ్జీవన్ రామ్ అని తెలిపారు, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆనాడు ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికి ఆదర్శనీయంగా నిలవడం విశేషమన్నారు, దేశం రాజకీయ– సామాజిక అంశాలలో ఆయన తనదైన ముద్ర వేసుకోవడానికి, మేధస్సుతో ముందుకు సాగటానికి ఆయన చదివిన విద్య ప్రధాన కారణమని చెప్పారు, ఆయన సిద్ధాంతాలలోని వాస్తవికతను తెలుసుకోవడమే యువత ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు, 14 శాఖలకు కేంద్ర మంత్రిగా పనిచేసే జాతికి విలువైన సేవలు అందించిన బాబూ జగజ్జీవన్ రామ్ అపార నైపుణ్యంతో దేశ రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించగలిగారని తెలిపారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చి భారతదేశ రాజకీయాల్లో తనదైన ముద్రను వేసుకున్న గొప్ప నాయకుడు బాబూ జగజ్జీవన్ రామ్ అని అన్నారు. అనేక కష్టాలు అనుభవిస్తున్న తన జాతి కోసం పార్లమెంట్లో బలంగా తన బాణీని వినిపించిన గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ కూడా బాపూజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా జాతి అభ్యున్నతి చెందుతుందని అన్నారు.ఆ సంఘసంస్కర్త చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ , డిఆర్ఓ వినాయక , ఉడా చైర్మన్ రమేష్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతి ఆణిముత్యం బాబూ జగజ్జీవన్ రామ్ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి భారత మా జీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ 115 వ జ యంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముం దుగా ఆయన చిత్రపటానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు, అనంతరం గాంధీ సెంటర్లో ని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళుల ర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దర్శవంతమైన సామాజిక, రాజకీయ జీవితం గడిపిన భారత జాతి ఆణిముత్యం బాబూ జగజ్జీవన్ రామ్ అని తెలిపారు, సమాజంలో అణగారిన వర్గాల అ భ్యున్నతికి ఆనాడు ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికి ఆదర్శనీయంగా నిలవడం విశేషమన్నారు, దే శం రాజకీయ– సామాజిక అంశాలలో ఆయన తనదై న ముద్ర వేసుకోవడానికి, మేధస్సుతో ముందుకు సా గటానికి ఆయన చదివిన విద్య ప్రధాన కారణమని చెప్పారు, ఆయన సిద్ధాంతాలలోని వాస్తవికతను తె లుసుకోవడమే యువత ఆయనకు అర్పించే నిజమై న నివాళి అన్నారు, 14 శాఖలకు కేంద్ర మంత్రిగా ప నిచేసే జాతికి విలువైన సేవలు అందించిన జగజ్జీవన్ రామ్ అపార నైపుణ్యంతో దేశ రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించగలిగారని తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, స్థానిక వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సుఖ బ్రహ్మ ఆశ్రమం దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాళహస్తికి సమీపంలో ఉన్న సుఖ బ్రహ్మ ఆశ్రమం దర్శించుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం. విద్యా స్వరూపానందగిరి స్వాములవారు ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారు మాట్లాడుతూ ప్రజలు భక్త ప్రవచనంతో మెలగాలని దైవానుగ్రహాన్ని పొందాలని సూచించారు. 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా సుఖ బ్రహ్మ ఆశ్రమం అన్నదాన కార్యక్రమానికి గాను డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారు లక్ష రూపాయలు విరాళంగా స్వామి వారికి అందజేశారు. డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ యువత మరియు ప్రజలు భక్తిశ్రద్ధలతో మెలగాలని కోరారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు



వత్సవాయి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి బాబు జ గజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు వత్సవాయి గ్రా మం లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు ఈ కార్యక్ర మంలో భాగంగాబాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగో పాల్ తాతయ్య స్థానిక ఎమ్మార్పీఎస్ నాయ కులతోక లసి బాబూ జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమా ల లు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబ డి న వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసి ద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివి ధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వా రికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అత ను కీలక పాత్ర పోషించాడు. 1974 కరువు సమయం లో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరిన ప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచు కో వాల్సిన విషయం. అని వారిని కొనియాడారు ఈ కార్యక్రమంలో కుక్కల సుదర్శన్, కుక్కల సురేష్, యే సుపోగు రవి, మార్కపుడి బాబురావు, కుక్కల చిన్ని, పేరం సైదేశ్వర రావు, సూరంపల్లి కాంతారావు, అది మ్మల్ల నాగభూషణం యస్ కాలనీ యూత్, గ్రామ పె ద్దలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా నరసరావుపేట ఏప్రిల్ 5.(ప్రజా పాలన ప్రతినిధి): బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఒక పేద కుటుంభంలో జన్మించి తండ్రి స్ఫూర్తితో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకొని,గాంధీ తో కలసి స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. కుల వివక్షకు,అంటరానితనం వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి, సమసమాజ స్థాపన కొరకు పాటుపడ్డారు.బాబు జగ్జీవన్ రామ్ ఆధునిక భారత నిర్మాతలలో ఒకరు.కేంద్రంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పనిచేసి అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి అందరికి ఆదర్శప్రాయుడిగా నిలిచారు. దళితులకు అంబెద్కర్ రాజ్యాంగంలో హక్కులు కల్పిస్తే,జగ్జీవన్ రామ్ వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి కృషి చేశారన్నారు.వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో హరిత విప్లవానికి నాంది పలికారు. రైతులకు మేలు చేసే అనేక చట్టాలు రూపొందించారు. కార్మికశాఖ మంత్రిగా ఆయన ఉన్న సమయములో కార్మికులు సంక్షేమం కొరకు అనేక చట్టాలు చేశారు. ఆ చట్టలే నేడు కూడా అమలు అవుతున్నాయి. రక్షణ శాఖ మంత్రి గా ఉన్న సమయంలో పాకిస్థాన్ తో జరిగిన యుద్ధములో భారతదేశం విజయం సాధించడములో కీలక పాత్ర పోషించారన్నారు.భారత్ దేశ ఉప ప్రధానిగా పనిచేయడమే కాకుండా ఆనాడు జనతా పార్టీ తరుపున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించబడ్డాడు. దళిత కుటుంభములో పుట్టిన జగ్జీవన్ రామ్ దలితోద్దరణకు పాటు పడటంతో పాటు, కేంద్ర మంత్రిగా అనేక శాఖలు నిర్వహించి ఆయన నిర్వహించిన శాఖలలో అనేక సంస్కరణలు చేపట్టి ఈ దేశానికి ఎనలేని సేవలు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడం తో పాటు, అన్ని జిల్లాల్లో ఆయన విగ్రహాలు నెలకొల్పి, ఆయన పేరిట జగ్జీవన్ రామ్ భవనాలు నిర్మించడము తో పాటు, ఆయన పేరు మీద అనేక పథకాలను ప్రారంభించారన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలతో పాటు దళితుల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ,ప్రతి ఒక్కరం ఆయన ఆశయసాధనకు కృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మన్నాన్ షరీఫ్, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి రఫీ, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చంద్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అలీ భాష, లీగల్ సెల్ నాయకులు చెన్నుపాటి నాగేశ్వరరావు, ప్రసాద్, నాయకులు మాబు, బాలు, కొట్టా విజయ్, వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆసరా మూడో విడత చెక్కులను మహిళలకు అంద జేస్తున్న ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను





నందిగామ ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి: మండల ప రిధిలోని ఎటుపట్టు గ్రామాల వ్యాప్తంగా కోణతమ త్మ కురు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏ ర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత వారో త్సవాలు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వ విప్ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పా ల్గొని పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ ఆ సరా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 2019 ఎన్నికల నాటికి పొ దుపు సంఘాల పేరిట మహిళలకు బ్యాంకుల్లో ఉన్న అప్పు మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించేలా వైయస్సార్ ఆ సరా పథకాన్ని చేపట్టారన్నారు,గత అసెంబ్లీ ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట బ్యాంకు ల్లో రూ.25,571 కోట్ల అప్పు ఉందని,ఇప్పటికే రెండు విడతల్లో రూ.12,758. 28 కోట్లను ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు,ఇప్పుడు జమ చేయనున్న మొ త్తం కలిపితే మూడు విడతల్లో రూ.19,178.17 కోట్ల ను ప్రభుత్వం పొదుపు సంఘాల మహిళల ఖాతాల్లో జమ చేసినట్లు అవుతుందన్నారు.జగ్గయ్యపేట ని యోజకవర్గం వ్యాప్తంగా 47 కోట్ల 97 లక్షల రూపాయ లు వైఎస్ఆర్ ఆసరా ద్వారా మంజూరు అయితే దా నిలో నందిగామ ఏటుపట్టు గ్రామాల అక్క చెల్లెమ్మ ల కు 4 కోట్ల 46 లక్షల రూపాయలు వైయస్సార్ ద్వారా అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్,గ్రామ సర్పంచ్ మేడా కోటేశ్వరరా వు,వివిధ గ్రామాలసర్పంచులు,ఎంపీటీసిలు,సీనియర్ నాయకులు లగడపాటి , కొల్లూరు ఉమామహేశ్వర రావు,దేవినేని రామారావు, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఈదర వెంకట్రావు, సీసీలు,వివిఎంబికేలు తది తరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కుటుంబానికి ఉపాధి కల్పించిన ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



వత్సవాయి ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి: మల్కా పురం గ్రామానికి చెందిన ఇడుపులపాటి సంతోష్ కుమార్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియాలో ఎంతో చు రుగ్గా పనిచేస్తూ ఉండేవాడు.అనుకోని విధంగా ప్రమా దవశాత్తు ఇటీవల కాలంలో మరణించాడు.దీంతో వా రి కుటుంబ సభ్యులు తీవ్రమైన మనోవేదనకు గుర వడంతో స్పందించిన ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సా మినేని ఉదయభాను వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించారు,వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొ ని అప్పటికే నర్సింగ్ ట్రైనింగ్ పూర్తి చేసిన సంతోష్ కుమార్ భార్య ప్రసన్న కుమారికి విజయవాడలోని ప్ర భుత్వ హాస్పటల్ నందు నర్సింగ్ జాబ్ ఇప్పించారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవి శంకర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నా రు

## నరసరావుపేట టీడీపీ కార్యాలయంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రావ్ 115 వ జయంతి వేడుకలు టీడీపీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో డా.చదలవాడ అరవింద బాబు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ....సమాజంలోని ప్రతి వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్ర చదవాలని ఆయన సమాజానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని డా.చదలవాడ కోరారు.కష్టం,ఓర్పు,పట్టుదల,కృషి ఉ ంటే మనిషి ఎంతటి కష్టాన్నయినా జేయించగలరని మనం బాబు జగజ్జీవన్ రామ్ జీవిత చరిత్ర చదివితే అర్థమవుతుందన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో జగజ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించాడన్నారు.అణగారిన వర్గాల కోసం బాబా సాహెబ్ అంబేద్కర్,బాబు జగజీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి అనిర్వేర్చితియమని డా.చదలవాడ కొనియాడారు.పేద ప్రజల కోసం దళిత వర్గాల కోసం అణగారిన వర్గాల ఉన్నతి కోసం పాటుపడి కష్ట నష్టాలను సవి చూచి భావి తరాలకు స్వతంత్ర ఫలాలను అందించి జీవితాన్ని దార పోసిన మహనీయులను స్మరించుకోవాలని డా.చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు. బ్రతికినంత కాలం బాబు జగజ్జీవన్ రామ్ పార్లమెంట్ మెంబర్ గా,ఉప ప్రధానిగా,వ్యవసాయ శాఖ,రైల్వే శాఖ,కార్మిక శాఖ మంత్రిగా అతి చిన్న వయసులోనే మంత్రి పదవులు నిర్వహించి,నిర్వహించిన పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడని డా.చదలవాడ కొనియాడారు.బాబు జగజ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ పార్లమెంట్ స్పీకర్ గా పని చేశారని గుర్తు చేశారు.జగజ్జీవన్ రామ్ కు ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను తాకాలని అణగారిన వర్గాలకు సేవ చేయాలని డా.చదలవాడ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్టా కిరణ్,చింతిరాల బాలు,గిద్దల వెంకటేశ్వర్లు,మల్లవరపు శ్యామ్,పోరుపోగు దాసు,కొండెపోగు సునీల్,కూకట్లపల్లి రాజు,కందుకూరి బెంజ్ మెన్,ఇస్తాల బాలస్వామి,మాతంగి బంగారం,గొల్లపల్లి సాల్మన్,రాయపూడి దానియేలు,అనపర్తి ప్రసాద్,దేవరకొండ సుబ్బారావు,కాలువ జయబాబు,గుడిపూడి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుగులేని నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి బాబు జగజీవన్ రావ్ జయంతిని పురస్కరించుకొని పట్ట ణంలో మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తా తయ్య ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళి అర్పిం చారు ఈ కార్యక్రమంలో భాగంగాబాబు ఆర్టీసీ బ స్టాం డ్ ఎదురుగా గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్ర హానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వే సి ఘన నివాళు లర్పించారు.ఈసందర్భంగా తాతయ్య మాట్లాడుతూఅణగారిన వర్గాల అభ్యున్న తికి ఎన్నో పోరాటాలు చేసిన యోధుడు డాక్టర్ బా బూ జగ్జీవన్ రామ్ అన్నారు.ఆయన చేసిన పోరాటా లు ఇప్పటి తరానికికూడా ఆదర్శప్రాయంగానిలుస్తా యనడం అ తిశయోక్తికాదు.ఆనాటి సమాజంలో చ దువుకు దూ రమై దుర్భర జీవితాన్ని గడుపుతు న్న. .పీడిత దళిత దీన జనుల కోసం జీవితాంతం శ్రమిం చిన సంస్కర ణల యోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు.బాబు జగజ్జి వన్ రామ్. తొలి దళిత ఉప ప్రధానిగా ని యమితుల య్యారు తాను నిర్వహించిన ప్రతి పదవికి గొప్పతనా న్ని తీసుకువచ్చారు. ఆహార మంత్రిగా దే శాన్ని తీవ్ర దుర్భిక్ష కోరల నుంచి తప్పించి మొదటిసా రి హరిత విప్లవం వైపు నడిపించి ఆహార రంగంలో దేశాన్ని స్వ యం సమృద్ధికి పునాదులు వేసింది జగజ్జీవ న్ రామ్ అన్నారు అందరితోనూ ఆప్యాయంగా బా బూజీ అని పిలిపించుకున్న ఆయన నడిచినబాట.అనుసరిం చి నఆదర్శాలు..చూపినసంస్కరణమార్గాలనూ గుర్తుచేసుకుంటూ. ఆయనజీవితాన్ని నేటి యువతఆదర్శం గా తీసుకోవాల్సినఅవసరం ఎం తై నా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో కొఠారి సత్య నా రాయణ ప్రసాద్, ఆచంట సునీత, మేక వెంకటేశ్వర్లు, కట్ట వెంకట నర సింహారావు, మైనేని రాధాకృష్ణ, నకి రకంటి తాళ్లూరి సోమయ్య, పెద్దాపురపు వేణు, బం డారు కిరణ్, వే ముల వెంకట్రావు, జ్వాల నాయక్ త దితరులు పాల్గొ న్నారు

## సత్యమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఐ సతీష్ కుటుంబ సభ్యులు



నందిగామ ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధిఅంబారు పేట శ్రీ సత్యమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సం దర్భంగా సిఐ సతీష్ కుటుంబ సమేతంగా అమ్మవారి ని దర్శించుకుని సత్యమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేశారుతమ ఇంటి దైవమైన శ్రీ సత్యమ్మ అ మ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం తమ అదృష్ట మని సీఐ సతీష్ అన్నారుఆలయ ఈవో నాగరాజు ఆలయ చైర్మన్ ఆ లోకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఐ సతీష్ కుటుంబ సభ్యులకు పూర్ణకుంభముతో అ ర్చ కులు స్వాగతం పలికారుసతీష్ కు ఆయన ధర్మపత్ని కుమార్తెకు వేద పండితులు ఆశీర్వాదాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :స్వతంత్ర సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 115 వ జయంతి కార్యక్రమాన్ని, జగ్గంపేట మండలం, జై కొత్తూరు గ్రామం ప్రగతి యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో వారి జయంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, జగ్గంపేట ఎస్సై విద్య సాగర్, ఏ ఎస్ ఐ, నూకరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని బాబు జగజీవన్ చిత్రపటానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జై కొత్తూరు గ్రామ ప్రజలకు, మెయిన్ రోడ్డు నందు పాఠశాలల విద్యార్థులకు, వాహన ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రగతి యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గోరంట్ల కుమార్ పాల్, అధ్యక్షుడు నిడమర్తి సురేష్ ఇశ్రాయేలు, పల్లపాటి రాజు, ఉపాధ్యక్షుడు గౌడత రమణ, విద్యా కమిటీ చైర్మన్ మందపల్లి వీరరాఘవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యానందం వల్లూరి , కార్యదర్శి పల్లపాటి సింహాద్రి, నిడమర్తి మహాలక్ష్మి, ట్రెజరరీ పల్లపాటి గంగకుమార్, జాయింట్ ట్రెజరర్ నిడమర్తి సూర్య, జీవ ,రాజ్ కుమార్ మున్న,తేజ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో ఉప ప్రధానిగా ఎదిగిన బాబు జగజ్జీవన్ రావ్ దళితులకు ఆదర్శం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5 (ప్రజాపాలన ప్రతినిధి ): ఈ దేశంలో తరతరాలుగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడిన వర్గాలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి రిజర్వేషన్ కల్పిస్తే ఆ యొక్క రిజర్వేషన్లు ద్వారా ఉన్నత విద్యలతో పాటు రాజకీయాలలో ఎన్నో మంత్రిత్వ శాఖలను చేసి ఆ యొక్క శాఖలకు వన్నెతెచ్చిన దళిత మేధావి డాక్టర్ బాబు జగజీవన్ రావ్ అని ఆయన యొక్క 116వ జయంతి వేడుకలను జై భీమ్ భారత్ పార్టీ మరియు మాల మహానాడు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి విషయానికి దళితులను ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ వాడుకుంటున్న రాజకీయ నాయకులు, ఆ కాలంలో తన తెలివితేటలతో చదువుకొని తదుపరి రాజకీయాల్లో అడుగులు వేసిన జగజీవన్ రామ్ మొదటి కార్మిక శాఖ మంత్రి దగ్గర నుండి అన్ని మంత్రిత్వ శాఖలో పనిచేసి పదవుల కే వన్నె తెచ్చే విధంగా కృషి చేసిన వ్యక్తి జగజీవన్ రామ్ అటువంటి మహనీయుని జయంతి వేడుకలు ఘనంగా వాడ వాడ ల నిర్వహించాలని ఆయన తెలియ చేస్తూ నూతన పల్నాడు జిల్లా లో ఈజిల్లాకి జాషువా పేరుని నామకరణం చేయాలని కోరారు ఈ జయంతి వేడుకలలో మాలమహానాడు నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు వుస్తేల జయరావు,పట్టణ సెక్రటరీ మెద బలిమి సాంబ శివ,మండల అధ్యక్షులు ముచ్చు బ్రహ్మం,నియోజకవర్గ సెక్రటరీ జక్కుల జాన్ ప్రకాష్,చిన్న తదితరులు పాల్గొన్నారు...

## చౌడేపల్లి మండలం ఆసరా పంపిణీలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి: చంద్రబాబు నాయుడు రుణమాఫీ పేరుతో మహిళలను మోసం చేశారు. ఆ రుణాలు తీర్చడానికి సిఎం వైఎస్ జగన్ నడుం బిగించారు.రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సిఎం వైఎస్ జగన్ అనేక పథకాలు ప్రారంభించారు.ఏ రాష్ట్రం లో లేని విధంగా 31 లక్షల మంది మహిళలకు సిఎం వైఎస్ జగన్ ఇంటి పట్టాలు అందించారు.అందులో ఇప్పటికే 20 లక్షల ఇళ్లు మంజూరు చేశారు.1వ తేదీ ఉదయం 5 గంటలకే వృద్ధాప్య పెన్షన్ అందిస్తున్నాం.అమ్మఒడి లాంటి పథకం ఏ రాష్ట్రంలో అయినా ఉందా? ఇంగ్లీష్ మీడియా ప్రవేశ పెట్టి, రాష్ట్రం లో విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్దం చేస్తున్నారు.26 ఆరు జిల్లాల్లో 26 మెడికల్ కాలేజీలు సిద్దం చేస్తున్నాం.సుమారు 40 వేల మంది సిబ్బందిని వైద్య ఆరోగ్యశాఖలో నియామకాలు చేశారు.ఆసుపత్రి లో ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స పొంది ఇంటికి వచ్చాక కూడా వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది.45 నుండి 60 సంవత్సరాల మహిళలకు ఏ పథకాలు లేవు అని వారికి 75 వెలు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి చేయూత పథకం తెచ్చారు.కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానం గా తీసుకుని పథకాలు అందిస్తున్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సిఎం వైఎస్ జగన్ పథకాలు అమలు చేశారు.రైతులు, మహిళలు, యువతను మోసం చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే సిఎం వైఎస్ జగన్ సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించింది ముందుకు సాగుతున్నారు.ఇప్పటికే 2400 కోట్ల రూపాయలతో పుంగనూరు, తంబళ్లపల్లె, మదనపల్లి, పీలేరు నియోజకవర్గాల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తున్నాం.ఎన్నో సంవత్సరాలు గా అభివృద్ధికి నోచుకోని దేవాలయాలు అన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేశాం.మైనారిటీ సోదరులకు షాదిమహల్ నిర్మాణాలు చేపడుతున్నాం. ప్రజలందరి మద్దతు సిఎం వైఎస్ జగన్ కు ఉంది.

## రాజకీయ దిగ్గజం బాబూ జగ్జీవన్ రామ్: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :రాజకీయ దిగ్గజం బాబూ జగ్జీవన్ రాం అని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేటలో జగ్జీవన్ రాం విగ్రహం వద్ద జరిగిన 116 వ జయంతి వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యూత్ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి, పుస్తకాలు, పెన్నులు పంచి పండుగ చేసుకున్నారు.బాబు జగజీవన్ రామ్ గారు ఏప్రిల్ 5, 1908న బీహార్ రాష్ట్రంలో జన్మించారని జులై 6, 1986న తుది శ్వాస విడిచారని తెలియజేసారు. స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘ సంస్కర్తగా. రాజకీయవేత్తగా. బీహార్లోని వెనుకబడిన వర్గాల నేతగా. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న నేతగా పేర్కొన్నారు. బాబూజీగా అయిన ను పిలుచుకుంటారన్నారు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు సభ్యునిగా కొనసాగరని,28 సంవత్సరాలపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం పాటు పడ్డారని అన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఆ మహనీయున్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, చక్కగా చదువు కొని ఉన్నతంగా ఎదుగాలన్నారు,బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగం కల్పించిన యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. బాబూ జగజీవన్ రామ్ గారికి ప్రభుత్వం భారత రత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా మాట్లాడుతూ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని నిర్మిస్తే బాబూ జగజీవన్ రావు గారు సహకరించారని, ఆ ఇద్దరి నాయకులను మనం గౌరవించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో లిఎంపీటీసీలులి ,చెరుకూరి జయరాజ్, గొలపల్లి శ్రీను,చిట్టిమని సత్యనారాయణ, వైసీపీ నాయకులు నిలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు,మువ్వల దుర్గ ప్రసాద్ వాలంటీర్ రవి,వీది శ్రీను, పాస్టర్ సుదర్శన్, సాక రాజ్ కుమార్, లియూత్ సభ్యులులి ,వేమగిరి బుజి,కొత్తపల్లి వివేక్,కొత్తపల్లి చిటిబాబు,కొత్తపల్లి సంజీవరావు,పలపటి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబూజగజ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం: జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి : ఏప్రిల్ 5:బాబూజగజ్జీవన్ రామ్ 115వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ స్మరించుకున్నారు. 5/04/2023 బుధవారం నాడు జగ్గంపేటలోని బాబూజగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గండేపల్లి మండలంలోని యల్లమిల్లి గండేపల్లి గ్రామాల్లోని బాబు జగజ్జనని రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతి కోసమే కాకుండా, వారు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులు అని ఆయన అన్నారు. 1946లో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో జగ్జీవన్ రాం అందించిన సహకారం అనితర సాధ్యమైనవి అని అన్నారు. భావితరాలకు ఈ మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉందివారు చూపిన దారి మన అందరికీ అనుసరణీయమని అన్నారు. ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ అనేక దళిత సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పాఠం శెట్టి సూర్యచంద్ర, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజారావు (రాజు) జగ్గంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంద్రశేఖర్, గండేపల్లి యల్లమల్లి గ్రామాలకు సంబంధించిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఓటమి ఎరగని రాజకీయ దురంధరుడు డా.బాబు జగ్జీవన్ రామ్: ఎమ్మార్పీఎస్ నాయకులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఏప్రిల్ 5. (ప్రజాపాలన ప్రతినిధి) : పల్నాడు జిల్లా నరసరావుపేట కేంద్రంలో బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎంఈఎఫ్ నాయకులు ఘనంగా నివాళులర్పించి పూలమాలు వేశారు. నేడు భారత దేశ మాజీ ఉపప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గుండాల నగేష్ మాదిగ ఆద్వారంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకోని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు ఆయన పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అమర్తపూడి శేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ రాజకీయాల్లో ఓటమి ఎరగని నాయకుడిగా చరిత్రలో బాబుజి నిలిచారని అన్నారు ఈ దేశానికి 50సం" పార్లమెంట్ మెంబర్గా 33సం" రాలు కేంద్ర మంత్రిగా సేవలు చేసి కేంద్ర సమాచార శాఖ మంత్రిగా వున్నప్పుడు పోస్ట్ అఫీస్ (తంతి తపాలా) ను నెలకొల్పిన ఘనత ఆయనది.కార్మిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కార్మికులకు 8'గంటల పని విధానం అమలులోకి వచ్చిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు అట్లాగే కార్మికులకు పథకాన్ని ప్రవేశపెట్టింది ఆయనే అన్నారు. రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఇండియా పాకిస్తాను యుద్ధంలో కీలక పాత్ర పోషించి పాకిస్తాను ఓడించి బంగ్లాదేశ్ కు స్వాతంత్రం రావడానికి ప్రధాన కారకుడు బాబుజి అని ఆయన గుర్తు చేశారు... ఈ కార్యక్రమంలో కనుమూరి కోటేశ్వరావు మాదిగ పల్నాడు జిల్లా ఎం ఎస్ పి కన్వీనర్ లి మల్లవరపు బాబు మాదిగ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు, చిరుగురి నాగరాజు మాదిగ వినుకొండ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కనుమూరి సామ్సన్ మాదిగ , మక్కిన పుట్టయ్య మాదిగ రొంపిచర్ల మండలం ఇన్చార్జి తాళ్లూరి తాళ్లూరి దేవదానం మాదిగ, గల్లీ పోగు రాంబాబు మాదిగ , నందిగం సాగర్ మాదిగ , మిట్ట మహేష్ మాదిగ, గుండాల ఆనంద్ మాదిగ, కొత్తపల్లి జయ మాదిగ , గుండాల రాములు మాదిగ, మల్లెల మధు మాదిగ , ముస్లిం మైనార్టీ సలీం అశోక్ మాదిగ, కుమార్ మాదిగ శివ మాదిగ రమణయ్య మాదిగ గల్లెపోగు రోశయ్య మాదిగ , తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజీవన్ రావు కి ఘన నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఏప్రిల్ 5 ప్రజాపాలన ప్రతినిధి మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా గాంధీ సెంటల్లో ఉన్న ఆయన విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులు ఘటించా రు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తాళ్లూరులో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో ఎమ్.అర్.పి.ఎస్, బాబు జగజ్జీవన్ రామ్ యూత్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ఉప ప్రధాని అయినటువంటి బాబు జగజ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గండేపల్లి ఎస్.ఐ గణేష్ ముఖ్య అతిధిగా విచ్చేశారు.బాబు జగజీవన్ రామ్ గారు ఏప్రిల్ 5, 1908న బీహార్ రాష్ట్రంలో జన్మించారని జులై 6, 1986న తుది శ్వాస విడిచారని తెలియజేసారు. స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘ సంస్కర్తగా. రాజకీయవేత్తగా. బీహార్లోని వెనుకబడిన వర్గాల నేతగా. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న నేతగా పేర్కొన్నారు. బాబూజీగా అయిన ను పిలుచుకుంటారన్నారు.భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు సభ్యునిగా కొనసాగరని,28 సంవత్సరాలపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం పాటు పడ్డారని అన్నారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారన్నారు. ఆ మహనీయున్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, చక్కగా చదువు కొని ఉన్నతంగా ఎదుగాలన్నారు,బహుజనులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగం కల్పించిన యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. బాబూ జగజీవన్ రామ్ గారికి ప్రభుత్వం భారత రత్న ఇచ్చి గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శీలామంతుల వీరబాబు,తాళ్లూరు వైసీపీ నాయకులు ఒబ్బిన్ని వీరబాబు, ఎంపీటీసీ చెల్లూరు రాంబాబు, పైన వెంకటేశ్వరరావు,పార్సెల్ సత్యనారాయణ, గండేపల్లి ఎస్సై గణేష్ కుమార్,అధికసంఖ్యలో ఎమ్. అర్ పి ఎస్ నాయకులు, జగజ్జీవన్ రామ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఈ నెల 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు నిర్వహించే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతం చేయాలని రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు గౌరవ మంత్రివర్యులు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ గారి అధ్యక్షతన జరిగిన రామచంద్రాపురం నియోజకవర్గ సచివాలయ కన్వీనర్లు ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు వేణు మాట్లాడుతూ మంత్రి పదవిని పదవిగా కాకుండా సేవగా భావించి బాధ్యతగా పని చేస్తున్నానని అన్నారు. నాకు 2024లో ఈ నియోజకవవర్గం నుండి మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు. రఘురామ్ మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ పని తీరు పథకాలు వివరించాలని, గత ప్రభుత్వ వైఫల్యాలు వివరించాలని అన్నారు. ప్రజా మద్దతును జగన్ కు అందించాలని కోరాలని, ప్రజల ఇబ్బందులు తెలుసుకోవాలన్నారు. ఆ ఇబ్బందుల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు ఎవరి స్థాయిలో వారు కృషి చేయాలన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

## అంగన్వాడి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఏప్రిల్ 5 ప్రజా పాలన ప్రతినిధి గ్రామం లో రూ.13.5 లక్షలతో చేపట్టనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం శంకు స్థాపన నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ స్కూళ్లగా మారు స్తూ నిర్ణయం తీసుకున్నారని ,ఇప్పుడు వాటిలో సౌకర్యాల కల్పన ఆధునీకరణపై దృష్టి సారించారన్నారు, అలాగే కొత్త కేంద్రాల నిర్మాణాలు చేపట్టి ఆధునీకరణ ఉట్టిపడేలా అంగన్‌వాడీ కేంద్రాలను రూపుదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి ,ఒకవైపు చిన్నా రులకు బోధన, సమతుల్య ఆహారం పంపిణీతో పా టు గర్భిణీలకు అన్ని వసతులు ఒకేచోట లభించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు ,ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను దశలవారీగా సొంత భవనాల్లోకి మార్చే ప్రక్రియకు వై యస్ జగన్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ప్రీ స్కూళ్లలో బోధన అత్యంత సులువుగా ఇంగ్లీష్ మీడి యంలో సాగించేందుకు అవసరమైన కిట్లను ఇప్పటికే సరఫరా చేస్తున్నట్లు చెప్పారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ సత్య నారాయణ ప్రసాద్, మండల కన్వీనర్ కందుల నాగే శ్వరరావు, సొసైటీ అధ్యక్షులు రాయల జానకిరామ య్య, సిడిపివో, అంగన్వాడి సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు

## ఘనంగా బాబూ జగజ్జీవనరావ్ 116వ జయంతి వేడుకలు

గుడివాడ : మాజీ ఉపప్రధాని బాబూ జగజ్జీవన్‌రావ్ 116వ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు కంచర్ల సుధాకార్, వెంపటి సైమన్, పాస్టర్ పాల్, అత్తాటి సాల్మన్, అజయ్, తుళ్ళూరి ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగజ్జీవన్‌రావ్ దేశ ఉపప్రధానిగా ఎన్నో సేవలందించారన్నారు. బాబాసాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తు.చ. తప్పకుండా అమలు కావాలని నిరంతరం కృషి చేసిన మహానుభావుడు బాబూ జగజ్జీవనరావ్ అన్నారు. తన కోసం బ్రతకటం కంటే ప్రజల కోసం బ్రతకటంలో ఎంతో ఆనందముందని, ఆయన దేశ మొట్టమొదటి ప్రధాని అయిన జవహర్‌లాల్‌నెహ్రూ మంత్రివర్గంలో కీలకశాఖలైన ఆర్థిక, రక్షణ శాఖలను నిర్వర్తించి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసారన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు పలు దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **వైకాపా ఆధ్వర్యంలో...**స్థానిక శరత్‌థియెటర్‌లోని వై.కా.పా కార్యాలయంలో బాబూ జగజ్జీవనరావ్ 116జయంతి వేడుకలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పలువురు నాయకులతో కలసి కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణధ్యక్షుడు గొర్ల శ్రీను, యేలేటి విలియంజ్యోషి, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మికుమారి, వైకాపా నాయకులు మట్టా జాన్ విక్టర్, మమిళ్ళ ఏలిషా, ఎం.రాజేష్, వెంపటి సైమన్, థామస్, కె.కిరణ్, తదితరులు పాల్గొన్నారు. **టిడిపి ఆధ్వర్యంలో...**స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబూ జగజ్జవనరావ్ 116 జయంతిని ఘనంగా నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకులు కంచర్ల సుధాకార్, దాసు శామ్‌కుమార్, రజనీకాంత్, నీరుడు సురేష్, ముళ్ళపూడి రమేష్ చౌదరి, పెద్ది వీరభద్రరావు,తదితరులు పాల్గొన్నారు.**మున్సిపాలిటి ఆధ్వర్యంలో...**స్థానిక పురపాలక సంఘం కార్యాలయం అధ్వర్యంలో బాబూ జగజ్జీవనరావ్ 116వ జయంతిని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ రంగరావు, ఇన్‌చార్జి ఎం.ఇ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..**స్థానిక బార్ అసోసియేషన్ అధ్వర్యంలో బాబూ జగజ్జీవనరావ్ చిత్రపటానికి అసోసియేషన్ సభ్యులు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుమ్మలచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చోరగుడి కుటుంబరావు, జనరల్ సెక్రటరీ సిహెచ్ వెంకటరమణ, ట్రెజరీ లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు గంటా రమేష్‌మనోహర్, చిలుకోటి రాజేంద్రప్రసాద్, ఎం.జనార్ధనరావు, జూలూరి చిరంజీవి, రఫీ, తిరుమళరావు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రోడ్ షో పర్యటన ప్రాంతాన్ని పరీశీలించిన మాజీ ఎంపి కొనకళ్ళ, మాజీ ఎమ్మెల్యే రావిలు



గుడివాడ : ఈ నెల 13వ తేది టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రోడు షో పాల్గొనే ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి మాజీ ఎంపి కొనకళ్ళ నారాయణ బుధవారం పరిశీలించారు. స్థానిక నెహ్రుచౌక్‌లో కొనకళ్ళ, రావిలు మాట్లాడుతూ గుడివాడలో ఈ నెల 13వ తేది సాయంత్రం 5గం॥లకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి అనే కార్యక్రమంలో భాగంగా రావడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, తెలుగుయువత నియోజవర్గ అధ్యక్షుడు గోవాడ శివా, నాయకులు కొడాలి రామరాజు, కంచర్ల సుధాకార్, ముళ్ళపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ లేఖ

**నాకు గౌరవం ఇవ్వకపోతే పోయారు. కనీసం నాణ్యత అయినా పాటించమని చెప్పండి ఎమ్మెల్యే గారూ..**

అయ్యా అవనిగడ్డ ఎమ్మెల్యే గారూ. నా పేరు రాజేష్. నాది పెదపాలెం గ్రామం. నేను ఆ గ్రామ సర్పంచ్ గా 2021 లో ప్రజల మద్దతుతో ఎన్నికయ్యారు. కాస్త చదువుకున్న వాడిని కావడంతో గ్రామాన్ని బాగు చేస్తానన్న నమ్మకంతో నేను దళితుడిని అయినా నన్ను ఓపెన్ కాంపిటీషన్ లో ప్రజలు గెలిపించుకున్నారు. మీరు మద్దతు ఇచ్చిన వ్యక్తి పై నేను గెలవటం రాజకీయంగా జరిగిన పరిణామం. అది ప్రజలు ఇచ్చిన తీర్పు

ప్రజల తీర్పుతో సర్పంచ్ గా ఎన్నికైన నా విషయంలో నేను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి వివక్ష సాగుతూనే ఉంది. అది ఎవరి ప్రోద్భలంతో జరుగుతుందో అందరికీ తెలిసిందే.మా గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా పడుతున్న డ్రయిన్ సమస్య పరిష్కరించేందుకు పంచాయతీ సర్పంచ్ గా నేను పని మొదలు పెడితే అధికారులను పంపి తవ్విన డ్రయిన్ పుడపించారు. బడిలో గుడిలో ఇలా ప్రతీ చోటా నాపై ఓడిన వ్యక్తిని ముందు పెట్టుకొని సర్పంచ్ గా నన్ను అవమానిస్తునే అన్నారు. అధికారులు, ఉపాధ్యాయులు, ఇలా ఒక్కరు కాదు ప్రతీ చోటా అవమానమే. ఇప్పుడు మా గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద రోడ్లు వేస్తున్నారు. ఎన్ని రోడ్లు మంజూరయ్యాయి, ఎంత నిధులు మంజూరు అయ్యాయి, వాటి అంచనాలు ఏమిటి, ఎవరికి ఆ పని ఇచ్చారు అన్న వివరాలు ఏవీ పంచాయతీకి చెప్పలేదు. బహుశా నేను దళితుడిని కావడంతో అతనికి చెప్పేది ఏమిటి అన్నది మీ కనుసన్నల్లో పని చేసే అధికారుల భావన కావొచ్చు. సరే పంచాయతీకి సమాచారం చెప్పినా చెప్పకున్నా మా గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాన్ని పరిశీలించటం సర్పంచ్ గా నా భాధ్యత అని పనిని పరిశీలించేందుకు వెళితే మీ మనుష్యులు నన్ను అవమానకరంగా మాట్లాడారు. ఇంతా చేస్తే సిమెంట్ రోడ్డును ఎలాంటి జీ ఎస్బీ లేయర్ వేయకుండా పలుచగా సిమెంట్ వేసేస్తున్నారు. ఇది పని చేసే విధానం కాదని నాణ్యతతో పని చేయాలని అడిగితే మీ మనుష్యులు దుర్భాషలాడారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లను అడిగితే సమాధానమే లేదు. కేవలం దళితుడిని అన్న చిన్నచూపు అడుగడుగునా చూపిస్తున్నారు. నాకు గౌరవం ఇవ్వక పోతే పోయారు మీరు మీ మనుషులతో చేయిస్తున్న పని అయినా నాలుగు కాలాలు నిలిచేలా చేయించండి. అంతే గానీ మట్టి రోడ్డు మీద నేరుగా కాంక్రీట్ పోస్తే అదీ రోడ్డు విషయంలో అలా చేస్తే ఎలా ఎమ్మెల్యే గారూ. నన్ను గౌరవించటం చేత కాకున్నా పర్లేదు మీ గౌరవం పోయే విధంగా మీ మనుష్యులు నాణ్యతా ప్రమాణాలు నామ మాత్రంగా కూడా పాటించకుండా వేస్తున్న రహదారి పనులు ఓ సారి పరిశీలించండి.

**ఇట్లు.**
**దున్నా రాజేష్,**
**సర్పంచ్,**
**పెదపాలెం గ్రామం,**
**నాగాయలంక మండలం,**
**కృష్ణాజిల్లా.**

**గౌరవనీయులైన శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు..**
**రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు**
**సచివాలయం, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం**

విషయం: ఈ క్రింది విషయాలపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని కోరుట గురించి,

నమస్కారం సార్,

మన రాష్ట్రంలో మీరు అధికారంలోకి రాకముందు ఉన్న ఎస్సీ , ఎస్టీలకు చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు . వీటిని మీరు రద్దు చేశారని బయట మరియు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వీటిపై మీరు లేదా గౌరవ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు లేదా గౌరవ అధికారులు శ్వేత పత్రం విడుదల చెయ్యాలని కోరుతున్నాము.

1. వేల కోట్ల రూపాయలు సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు .2. ఎస్సీ , ఎస్టీ కార్పొరేషన్లు బ్యాంకు లింక్ రుణాలు 3. భూమి కొనుగోలు పథకం 4. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 5. కులాంతర వివాహాల ప్రోత్సాహం 6. నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ( %చీూఖఖీణజ% ) ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కేంద్ర ప్రాయోజిత పథకాలు 7. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం 8. ఉద్యోగుల స్టడీ లీవ్ పూర్వస్థితి9. ఏపీ స్టడీ సర్కిల్స్ , అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ 10. బుక్ బ్యాంక్ పథకం 11. ఇళ్ల స్థలాలు ఇచ్చే క్రమంలో 34 లక్షల ఇళ్ల కోసం 11,000 ఎకరాల దళిత గిరిజన ప్రజల అసైన్డ్ భూములు స్వాధీనం 12. ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన ( పిఎమ్ఐవై ) : ఎస్సీ జనాభా 50 % ఉన్న షెడ్యూల్డ్ కులాల ( ఎస్సీ ) మెజారిటీ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేటాయించిన కేంద్ర ప్రాయోజిత పథకం ' ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన ' ( పిఎంజి ) నిధులు దారి మళ్లించారు .13. స్టాండప్ ఇండియా ద్వారా ఎస్సీ ఎస్టీలకు రుణాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు16. జగనన్న విద్యా దీవెన , జగనన్న వసతి దీవెన ద్వారా కన్వీనర్ కోటా మినహాయించి మిగతా ఏ కోటాలో చేరిన ఉపకార వేతనాలు ఉండకుండా జి.ఓ.నెం 77 ఇవ్వడం 17. ఎస్సీ , ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయడం 18. ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు 19. ఎస్సీ , ఎస్టీ కారుణ్య నియామకాలను భర్తీ చేయడం20. ఎస్సీ , ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు విషయంలో సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి 41 సి.ఆర్.పి.సి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయకపోవడం . దుర్మార్గమైన దారుణమైన నిందితులు కూడా స్టేషన్ బెయిల్ పొందేందుకు దోహదం.21. ఎస్సీ , ఎస్టీ , బిసి , మైనారిటీలకు 60 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కనీసం ఒక్క లోను కూడా మంజూరు చేయకపోవడం , నిధులు కేటాయించకపోవడం 22. ఎస్సీ కమీషన్ కు రిటైర్డ్ న్యాయమూర్తిని ప్రకటించకపోవడం , జ్యుడిషియల్ అధికారాలు ఇవ్వకపోవడం 23. ఎస్సీ , ఎస్టీ , పిల్లలకు విద్యను దూరం చేయడానికే సర్క్యులర్ 172 జారీచేయడం24. మెడికల్ సీట్ల భర్తీలో బి , సి క్యాటగిరీల సీట్లకు రిజర్వేషన్లు వర్తింప చేయకపోవడం . 25. నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీ , ఎస్టీలకు రుణాలు మంజూరు చేయకపోవడం26. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ స్కీం ను రద్దు చేస్తూ మెమో నెం 1214 తేది 10-03-2020 ను విడుదల చేయడం .27. ప్రభుత్వ కార్యాలయాల్లో , వైద్యశాలల్లో విద్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ , శానిటరీ వర్కర్స్ కు అధికారంలోకి వచ్చిన నాటి నుండి జీతాలు పెంచకపోవడం 28. ఇళ్ల నిర్మాణంలో అదనపు సహాయంగా ఇచ్చే రూ . 50,000 నగదును నిలిపివేయడం. ఇలా అనేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు రద్దు చేసినట్లు చూపకుండా అమలు చెయ్యడం లేదు. దళిత , గిరిజన ప్రజలపై చిత్తశుద్ధితో మీరు పై పథకాలపై శ్వేత పత్రం విడుదల చెయ్యాలని కోరుతున్నాము.

**అభినందనలతో..**
**కన్నా వెంకట్ ముదిరాజ్**
**రాష్ట్ర అధ్యక్షులు**
**పార్స్ బహుజన విద్యార్థి సంఘం**
**సెల్ :9063327682**

## విశ్వక్ కోసం సెట్ చేస్తున్న రవితేజ



మాస్ మహారాజ్ రవితేజ ప్రస్తుతం రావణాసుర మూవీతో ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాడు. ఈ మూవీ ప్రమోషన్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. భారీ బడ్జెట్ తో డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కిన ఈ మూవీలో యాంటీ షేడ్స్ ఉన్న పాత్రలో రవితేజ నటించాడు. ఇదిలా ఉంటే ఈ మూవీ నిర్మాణం లో కూడా రవితేజ భాగస్వామ్యం అయిన సంగతి తెలిసిందే. సొంతం గా ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసిన రవితేజ ముందుగా తన సినిమాలకి నిర్మాణ భాగస్వామిగా ఉంటూ వస్తున్నారు. అయితే ఇప్పుడు మినిమమ్ బడ్జెట్ సినిమాలని ఇతర హీరోలతో చేయడానికి కూడా రవితేజ రెడీ అవుతున్నారని సమాచారం. నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ బ్యానర్ పెట్టి మొదటిగా అ! అనే సినిమా చేశారు. కమర్షియల్ గా ఆ సినిమా సక్సెస్ అవ్వకపోయిన డిఫరెంట్ కాన్సెప్ట్ తో తెరకెక్కిన మూవీగా గుర్తింపు తెచ్చుకుంది. తరువాత శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ మూవీని విశ్వక్ సేన్ హీరో గా నాని నిర్మించాడు. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. రీసెంట్ గా హిట్ 2 కూడా అడవి శేష్ తో నిర్మించి మరో సూపర్ హిట్ ని ఖాతాలో వేసుకున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు ప్రొడక్షన్ విషయంలో రవితేజ కూడా నానిని ఫాలో అవుతున్నారు. తన ప్రొడక్షన్ హౌస్ నుంచి మొదటి సినిమాని విశ్వక్ సేన్ హీరోగా నిర్మించడానికి రెడీ అయ్యారు. మినిమమ్ బడ్జెట్ తో ఈ సినిమాని తెరకెక్కించాలని భావిస్తున్నారు. నిజానికి దర్శకుడు ఈ కథని రవితేజ కోసమే చెప్పిన కూడా అది విశ్వక్ సేన్ కి కరెక్ట్ గా సెట్ అవుతుందని భావించి అతనితో చేయడానికి రెడీ అవుతున్నట్లు బోగట్టా. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ ని అఫీషియల్ గా ప్రకటించే ఛాన్స్ ఉందని సమాచారం. మొత్తానికి విశ్వక్ సేన్ కూడా ఇప్పుడు చాలా మందికి బెస్ట్ ఛాయస్ గా మారిపోయాడు. అతని ఇంటెన్సివ్ పెర్ఫార్మెన్స్ కారణంగా వివాదాలు ఉన్న నిర్మాతలు అతనితో మూవీస్ చేయడానికి ఆసక్తి చూపిస్తూ ఉన్నారు.

## "పుష్ప 2" అప్డేట్ పై అందరిలో ఆసక్తి.!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ సినిమా పుష్ప 2 పై పాన్ ఇండియా లెవెల్లో ఎన్ని అంచనాలు ఉన్నాయో అందరికీ తెలిసిందే. దీనితో ఈ సినిమా నుంచి చిన్న అప్డేట్ కోసం అయినా అభిమానులు ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ అవైటెడ్ సినిమా నుంచి ఈ ఏప్రిల్ లో ఐకాన్ స్టార్ బర్త్ డే ఉండడంతో ఇది వరకే మేకర్స్ బిగ్ ట్రీట్ రెడీ అంటూ కన్ఫర్మ్ చేశారు. అంతే కాకుండా నిన్న అయితే ఈరోజు బిగ్ అప్డేట్ రివీల్ చేస్తున్నట్లు గా కన్ఫర్మ్ చేశారు. ఇప్పుడు దీనిపై పాన్ ఇండియా వైడ్ గా ఎంతో ఆసక్తి నెలకొంది. అయితే మొదట గా ఈ ఏప్రిల్ 7న అయితే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ గాని గ్లింప్స్ వీడియో గాని రిలీజ్ చేస్తారని రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి మరి ఆ అప్డేట్ ఏంటో ఇంకాసేపు ఆగితే తెలిసిపోతుంది. ఇక ఈ భారీ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com